కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
Published from: Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam
సోమవారం, హైదరాబాద్ 10.03.2023 | సంపుటి:14 | సంచిక: 337 | పేజీలు: 8 | వెల: 4.00
www.kalamnigha.com





# ఛాంపియన్ టీమిండియా!

దుబాయ్, మార్చి 9, నిఘా న్యూస్: ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని భారత్ గెలుచుకుంది. ఫైనల్లో న్యూజిలాండ్‌పై నాలుగు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 252 పరుగుల విజయ లక్ష్యంతో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ కు.. కెప్టెన్ రోహిత్ శర్మ ఫ్లై ఫ్లయింగ్ స్టార్ట్ ఇచ్చారు. శుభమన్ గిల్‌తో కలిసి తొలి వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యాన్ని ఇచ్చాడు. అయితే ఆ తర్వాత స్పీడ్ బ్రేకర్లు ఎదురయ్యాయి. కోహ్లీ ఒక్క పరుగుకే ఎల్‌బీడబ్ల్యూ అయ్యాడు. ఆ తర్వాత 76 పరుగులు చేసిన రోహిత్ శర్మ కూడా పెవిలియన్ చేరుకున్నాడు. 122 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయినట్లయింది. తర్వాత శ్రేయస్ అయ్యర్, అక్షర పటేల్ ఆవేశపడకుండా నిలకడగా ఆడారు. స్కోరును 180 దాటించిన తర్వాత ఇద్దరూ › మిగతా 2లో

# పద్మశాలీలు త్యాగానికి మరో పేరు

## రైతన్నలు నేతన్నలు మాకు రెండు కళ్ళ లాంటి వారు

- ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ పేరు
- 65 లక్షల మంది మహిళలకు నాణ్యమైన రెండు చీరలు
- ఇందుకోసం 600 కోట్ల బడ్జెట్‌ను కేటాయించాము
- నేతన్నలకు త్వరలో చీరల నేతకు ఆర్డర్లు ఇస్తామని ప్రకటన
- అఖిలభారత పద్మశాలి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ మార్చి 9 (నిఘా న్యూస్): ఆసిఫాబాద్‌లో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెడుతుతన్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన 17వ అఖిల భారత పద్మశాలి, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభకు సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సభలో ఏర్పాటు చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పద్మశాలీలు ఆత్మ గౌరవానికే కాదు త్యాగానికి సైతం మారుపేరు అందుకు నిదర్శనమే కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. మలి దశ తెలంగాణ ఉద్యమం కోసం జల దృశ్యంలోని తన ఇంటిని అందించిన గొప్ప మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా 2011లో సోనియాగాంధీ అధ్యక్షతన కు లగణన చేయగా తర్వాత వచ్చినటువంటి బీజేపీ ప్రభుత్వం › మిగతా 2లో



## ఈ నెల 16న వరంగల్‌లో రేవంత్ సభ

- స్టేషన్ ఘన్‌పూర్‌లో 800 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కడియం



2



## ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్‌కు అస్వస్థత

### ఎయిమ్స్‌కు తరలింపు

ఢిల్లీ, మార్చి 9, నిఘా న్యూస్: భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ అస్వస్థతకు గురయ్యారు. దీంతో, ఆయనను వెంటనే ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. అయితే, ఛాతి నొప్పితో బాధపడినట్లు తెలుస్తోంది. వివరాల › మిగతా 2లో



## అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్!

### 11న బీఆర్ఎస్ శాసనసభా పక్ష సమావేశం

హైదరాబాద్, మార్చి 9, నిఘా న్యూస్: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఈనెల 11న (మంగళవారం) మధ్యాహ్నం ఒంటి గంటకు బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం జరగనుంది. పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరగనున్న సమావేశానికి పార్టీ › మిగతా 2లో

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఒక మృతదేహం వెలికితీత



హైదరాబాద్, మార్చి 9, నిఘా న్యూస్: ఎస్ఎల్‌బీసీ టన్నెల్ నుంచి మృతదేహం వెలికితీసి.. బయటకు తీసుకువచ్చింది రెస్క్యూ టీమ్. మృతుడు TBM ఆపరేటర్ గురుప్రీత్‌సింగ్‌గా అనుమానిస్తున్నారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని తరలించారు. క్యాడవర్ డాగ్స్ గుర్తించిన స్పాట్‌లో తవ్వకాలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 16 రోజుల నుంచి రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతోంది. టన్నెల్ ఎండ్‌పాయింట్‌లో కేరళ కెడావర్ డాగ్స్ రెండు ప్రదేశాలను గుర్తించాయి. దాంతో.. ఆయా ప్రదేశాల్లో ర్యాట్ హోల్ మైనర్లు తవ్వకాలు › మిగతా 2లో



## 'మహిళా శక్తి' సభలో రేవంత్ పచ్చి అబద్ధాలు

### హరీశ్‌రావు

హైదరాబాద్, మార్చి 9, నిఘా న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ › మిగతా 2లో

## పునఃప్రారంభం కానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు



న్యూఢిల్లీ, మార్చి 9, నిఘా న్యూస్: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం పునఃప్రారంభం కానున్నాయి. బడ్జెట్ సెషన్ మొదటి భాగం జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరిగాయి. రెండవ భాగం సోమవారం మొదలై › మిగతా 2లో



## టీటీడీ ఆస్థాన విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ కన్నుమూత

2

## విజయశాంతిని గుర్తించిన కాంగ్రెస్

- ఒక స్థానాన్ని సిపిఐకి కేటాయించిన కాంగ్రెస్
- ఎమ్మెల్సీ అభ్యర్థులుగా విజయశాంతి,
- అద్దంకి దయాకర్, శంకర్ నాయక్‌కు అవకాశం




హైదరాబాద్ మార్చ్ 9 (నిఘా న్యూస్): తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసింది. ఒక స్థానాన్ని సీపీఐకి కేటాయించింది. కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థులుగా విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్‌కు అవకాశం ఇచ్చారు. విజయశాంతి చాలా సైలెంట్‌గా తన పేరు లిస్ట్‌లో చేర్చుకునేలా చేశారు. ఈ మధ్యే ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను కలిసిన విజయశాంతి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ సీటు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ కోసం చేసిన త్యాగాలు › మిగతా 2లో



## అమెరికాలో హిందూ దేవాలయంపై దాడి

- బాప్స్ స్వామినారాయణ్ టెంపుల్‌పై గ్రాఫిటీ రాతలు
- ఎఫ్‌బీఐ విచారణకు హిందూ అమెరికన్ ఫౌండేషన్ డిమాండ్
- నీచమైన చర్యగా అభివర్ణించిన భారత్

2



## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో
# ఒక మృతదేహం వెలికితీత

› మొదటి పేజీ తరువాయి

చేపట్టారు. ఈ తవ్వకాలు పూర్తికావస్తుండడంతో కార్మికుల ఆనవాళ్లు లభ్యమైనట్లు తెలుస్తోంది. తాజాగా ఒక మృతదేహాన్ని వెలికితీశారు. మిగతా ఏడుగురికి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

ఇక.. SLBC టన్నెల్‌లో భారీగా పేరుకుపోయిన బురదను తొలగించేందుకు రెండు మినీ జేసీబీలను వినియోగిస్తున్నారు. టీబీఎం మెషీన్ శకలాల తొలగింపు ప్రక్రియ వేగంగా కొనసాగిస్తున్నారు. కన్వేయర్ బెల్ట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడంతో.. దాని ద్వారా శిథిలాలను ఎప్పటికప్పుడు బయటకు పంపుతున్నారు.

## ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్‌కు
# అస్వస్థత

› మొదటి పేజీ తరువాయి

ప్రకారం.. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. ఆదివారం తెల్లవారుజామున ఆయనకు ఛాతి నొప్పితో బాధపడినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో, తెల్లవారుజామున 2 గంటలకు ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజీవ్ నారంగ్ ఆధ్వర్యంలో ఆయనకు చికిత్సను అందిస్తున్నారు. ప్రస్తుతానికి ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్టు వైద్యబృందం తెలిపింది. ఇక, ధన్కర్ అస్వస్థత విషయం తెలిసిన వెంటనే బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా.. ఎయిమ్స్‌కు వెళ్లి ఆయనను పరామర్శించారు.

భారత ఉపరాష్ట్రపతి జగదీప్ దన్కర్ త్వరలో కోలుకోవాలని ప్రార్థించినట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. జగదీప్ అస్వస్థతకు గురికావడంతో ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రితో చికిత్స అందిస్తున్నారు. ఈరోజు(ఆదివారం) తెల్లవారుజామున దన్కర్ కు ఛాతీలో నొప్పి రావడంతో ఎయిమ్స్ కు తరలించి అత్యవసర చికిత్స అందించారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఎయిమ్స్ ఆస్పత్రికి వెళ్లి దన్కర్ ను పరామర్శించారు. దన్కర్ ఆరోగ్యం గురించి అక్కడ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. దన్కర్ త్వరగా కోలుకోవాలని మోదీ ఆకాంక్షించారు.రావాలని ప్రార్థించినట్లు మోదీ తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు.

## 'మహిళా శక్తి' సభలో
# రేవంత్ పచ్చి అబద్ధాలు

› మొదటి పేజీ తరువాయి

మైదానంలో నిన్న జరిగిన సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడారని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

"గతంలో మా ప్రభుత్వం బడి పిల్లల యూనిఫాం కుట్టేందుకు మహిళా సంఘాలకు రూ.50 చొప్పున ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా రూ.50 చొప్పున ఇచ్చారని మహిళలు చెబుతున్నారు. కానీ, రేవంత్‌రెడ్డి మాత్రం ఒక్కో యూనిఫామ్‌కు రూ.75 చొప్పున ఇచ్చామని పచ్చి అబద్ధం చెప్పారు. భారాస ప్రభుత్వ హయాంలో రూ.25 మాత్రమే ఇచ్చారని అసత్యాలు చెప్పారు. మహిళా సంఘాలకు రూ.21వేల కోట్ల వడ్డీలేని రుణం అనేది అవాస్తవం. నిన్న సీఎం మాటలు వినలేక సభ నుంచి మహిళలు వెళ్లిపోతుంటే పోలీసులు ఆపారు" అని హరీశ్‌రావు ఆరోపించారు.

## టీటీడీ ఆస్థాన విద్వాంసుడు కన్నుమూత

తిరుపతి, మార్చి 9, నిఘా న్యూస్: టీటీడీ ఆస్థాన విద్వాంసుడు, ప్రముఖ గాయకుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (76) కన్నుమూశారు. కృష్ణవేణి, నరసింహారావు దంపతులకు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ రాజమండ్రిలో జన్మించారు. కానీ తిరుపతి ఆయన స్వస్థలంగా మారిపోయింది. గాయని ఎస్ జానకి మేనల్లుడు.

తిరుమల తిరుపతి దేవస్థానంలో 1978 నుండి 2006 వరకు ఆస్థాన గాయకుడిగా గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ ఉన్నారు. 600లకు పైగా అన్నమాచార్య సంకీర్తనలకు గరిమెళ్ల వారు స్వరకల్పన చేశారు. "వినరో భాగ్యము విష్ణుకథ..", "జగడపు చనువుల జాజర..", "పిడికిట తలంబ్రాల పెండ్లి కూతురు.." వంటి సుప్రసిద్ధ కీర్తనలకు స్వరాలను సమకూర్చారు. సంప్రదాయ కర్ణాటక సంగీతంలో, లలిత సంగీతంలో, జానపద సంగీతంలోనూ గరిమెళ్ల ప్రపంచ ప్రఖ్యాతి సాధించారు.

కర్ణాటక సంగీతంలో గరిమెళ్ల డిప్లొమా చేశారు.

## పద్మశాలీలు త్యాగానికి మరో పేరు

› మొదటి పేజీ తరువాయి

నేటి వరకు తొక్కి పెట్టిందని విమర్శించారు. కులగణన చేసిన తీరుతామని రాహుల్‌గాంధీ ప్రకటించిన నేపథ్యంలో ఈ క్రెడిట్‌ను తమ ఖాతాలో వేసుకునేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. రైతన్నలు, నేతన్నలు తమకు రెండు కళ్లలాంటి వారని, వారి అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో 65 లక్షల మంది మహిళలకు నాణ్యమైన రెండు చీరలను పంపిణీ చేసేలా నేతన్నలను ఆర్డర్లు ఇస్తామని అందుకోసం రూ.600 కోట్ల బడ్జెట్‌ను కేటాయించినట్లు తెలిపారు. మహారాష్ట్రలోని సోలాపూర్ లో నేతన్నల కోసం నిర్మిస్తున్నటువంటి మార్కండేయ భవన్‌కు తెలంగాణ రాష్ట్రం తరపున కోటి రూపాయలను అందజేస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు.



# ఛాంపియన్ టీమిండియా!

› మొదటి పేజీ తరువాయి

షాట్లకు ప్రయత్నించడంతో కొద్ది తేడాతో పెవిలియన్ చేరారు. కానీ విజయం ముంగిటకు టీమిండియాను చేర్చారు. కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా తర్వాత కివీస్ జట్టుకు ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు. విజయానికి కావాల్సిన పరుగులు వేగంగా పూర్తి చేసే ప్రయత్నం చేశారు. విజయానికి 15 బంతుల్లో 11 పరుగులు చేయాల్సిన సమయంలో హార్దిక్ పాండ్యా.. భుజాల వరకూ వచ్చిన బంతిని బుక్ చేయబోయాడు కానీ వర్కవుట్ కాలేదు. గాల్లోకి ఎగరడంతో బౌలర్ జామిసన్ పట్టుకున్నాడు.దాంతో ఆరో వికెట్ పడింది. తర్వాత క్రీజన్ లోకి జడేజా వచ్చాడు. కంగారు పడకుండా.. రాహుల్ తో కలిసి మిగిలిన పరుగులు పూర్తి చేశాడు.ఛేజింగ్ లో టీమిండియా ఎక్కడా తడబడలేదు కానీ.. ఫైనల్ మ్యాచ్ కావడంతో కొన్ని కోట్ల ఒత్తిడికి గురవుతారేమోనన్న ఆందోళన కనిపించింది. కానీ అలాంటిదేమీ లేకుండా.. విజయం దిశగా సాఫీగా సాగిపోయారు. అంతకు ముందు టాస్ గెల్చినా బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ జట్టు.. శుభారంభం లభించినా.. ఆ టెంపోను కొనసాగించలేకపోయింది. భారత ఫీల్డింగ్ పేలవంగా ఉంది. కొన్ని సింపుల్ క్యాచ్‌లు వదిలేశారు. అయినా కివీస్ ప్లేయర్లు సద్వినియోగం చేసుకోలేకపోయారు. డారిల్ మిచెల్, బ్రాస్‌వెల్ అర్థసెంచరీలు చేయడంతో... స్కోరు 250 దాటింది. భారత బౌలర్లలో కుల్ దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి రెండేసి వికెట్లు తీశారు. సెమీ ఫైనల్‌లో సెంచరీలు చేసిన రచిన్ రవీంద్ర, కేన్ విలియమ్సన్ పెద్దగా రాణించలేకపోయారు.భారత్ మూడో సారి చాంపియన్స్ ట్రోఫీని గెలిచింది. ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్తాన్ ఆతిథ్యం ఇచ్చింది. కానీ భారత్ ఆ దేశానికి వెళ్లి ఆడేందుకు ఆసక్తి చూపించలేదు. దాంతో భారత్ మ్యాచ్లను దుబాయ్ లో నిర్వహించారు. పాకిస్తాన్ గ్రూప్ దశ నుంచి టోర్నీ నుంచి నిష్క్రమించింది.

## అమెరికాలో హిందూ
# దేవాలయంపై దాడి

కాలిఫోర్నియా, మార్చి 9, నిఘా న్యూస్: అమెరికాలోని ఓ హిందూ దేవాలయంపై దాడి జరిగింది. కాలిఫోర్నియాలోని చినో హిల్స్ బాప్స్ స్వామినారాయణ్ మందిరంపై భారత్‌కు వ్యతిరేకంగా విద్వేషపు రాతలను రాశారు. గ్రాఫిటీ గ్రూప్ ఈ మందిరంపై విద్వేషం నింపేలా రాతలు రాసింది. అమెరికాలో మరో హిందూ టెంపుల్‌పై ఇలాంటి దాడే ఐదు నెలల క్రితం జరిగింది. కాగా బాప్స్ ఈ ఘటనపై స్పందించింది. హిందూ సమాజం ఈ విద్వేషానికి వ్యతిరేకంగా దృఢంగా నిలబడుతుందని తెలిపింది. చినో హిల్స్, సదరన్ కాలిఫోర్నియా కమ్యూనిటీ కలిసి ఈ విద్వేషాన్ని పాతుకపోకుండా చూస్తాము. మన ఉమ్మడి మానవత్వం, విశ్వాసం తప్పకుండా శాంతిని కోరుకుంటాయని బాప్స్ సోషల్ మీడియాలో పేర్కొంది. బాప్స్ స్వామినారాయణ్ మందిరంపై 'హిందూస్ గో బ్యాక్' అంటూ గ్రాఫిటీ రాతలు రాశారు. కాగా, ఈ ఘటనపు హిందూస్ ఇన్ నార్త్ అమెరికా సంస్థ ఖండించింది. మీడియా, మేధావులు అసలు హిందూ వ్యతిరేకత లేదని, హిందూ ఫోబియా అనేది కేవలం ఊహాజనితమే అని ప్రచారం చేస్తాయి. కానీ ఇలాంటి సంఘటనలు వారికి కనపడవు అని హిందూస్ ఇన్ నార్త్ అమెరికా పేర్కొంది. 2022 నుంచి ఇప్పటి వరకు 10 హిందూ మందిరాలపై దాడి జరిగిందని తెలిపారు. ఈ ఘటనపై ఎఫ్‌బీఐ విచారణ జరపాలని హిందూ అమెరికా ఫౌండేషన్ డిమాండ్ చేసింది. పవిత్రమైన స్థలాల్లో యాంటీ హిందూ రాతలపై కఠినంగా వ్యవహరించాలని కోరారు. అమెరికాలో హిందూ దేవాలయంపై దాడిని భారత ప్రభుత్వం ఖండించింది. ఇలాంటి నీచమైన చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## విజయశాంతిని
# గుర్తించిన కాంగ్రెస్

› మొదటి పేజీ తరువాయి

గురించి చెప్పుకొచ్చారు. ఎన్నికలకు ముందు విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో చేరినా ఇప్పటి వరకు తనను పట్టించుకోవడం లేదని ఆమె ఫీల్ అవుతున్నారు. అసెంబ్లీలో కానీ పార్లమెంట్ ఎన్నికల్లో కానీ టికెట్ ఇవ్వలేదు. ఆమెను ప్రచార కార్యక్రమాల్లో కూడా పాల్గోనివ్వలేదు. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన తర్వాత కూడా ఆమె యాక్టివ్‌గా లేకుండా పోయారు. ఆమె ఫేడవుట్ అయ్యారని అంతా అనుకున్నారు. సోషల్ మీడియాలో అప్పుడప్పుడూ హాట్ కామెంట్స్ చేస్తూ వచ్చారు. ఇప్పుడు ఢిల్లీ పెద్దలను ఒప్పించి ఎమ్మెల్సీ టికెట్ తెచ్చుకున్నారు.

మొదటగా తల్లి తెలంగాణ అనే పార్టీ పెట్టిన విజయశాంతి తర్వాత చాలా పార్టీలు మారారు. బీజేపీ నుంచి బీఆర్ఎస్, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్, కాంగ్రెస్ నుంచి బీజేపీ, బీజేపీ నుంచి గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలోకి మారు. ఇదే ఆమెకు పెద్ద మైనస్‌గా చెబుతున్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు మెదక్ నుంచి ఎంపీగా పోటీ చేసి ఓసారి గెలిచారు. ఆ తర్వాత ఆ పార్టీకి, కేసీఆర్‌కు దూరమయ్యారు. తెలంగాణ ఇస్తే కాంగ్రెస్ లో చేరతానని ప్రకటించారు. తెలంగాణ ప్రకటించిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఓసారి మెదక్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు.

అద్దంకి దయాకర్ తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2014, 2018లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆయనకు 2023 లో టికెట్ దక్కలేదు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేశారు. మునుగోడు నియోజకవర్గం చండూరులో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభలో కోమటిరెడ్డి సోదరులను ఉద్దేశించి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని పార్టీలో ఉంటే ఉండు, లేకపోతే లేదన్నట్లుగా చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఆయన వాడిన పదాలపై పార్టీలో తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆయనపై కోమటిరెడ్డి అభిమానులు టీపీసీసీ క్రమశిక్షణా కమిటీకి ఫిర్యాదు చేశారు. ఆయనకు పార్టీ షోకాజ్ నోటీసు జారీ చేశారు. దీనిపై స్పందించిన దయాకర్ ఏదో ఆవేశంలో నోరు జారి అలా మాట్లాడానని తాను వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు తెలిపారు. వెంకట్ రెడ్డికి వ్యక్తిగతంగా బేషరతుగా క్షమాపణలు చెప్పారు.

## అసెంబ్లీ సమావేశాలకు
# కేసీఆర్!

› మొదటి పేజీ తరువాయి



ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ అసెంబ్లీకి హాజరుకాలేదు. గత బడ్జెట్ ప్రవేశ పెట్టిన రోజు అసెంబ్లీకి హాజరై ఆ తర్వాత మళ్లీ అడుగుపెట్టలేదు.

**బడ్జెట్ సమావేశాలకు**
**కేసీఆర్ రావడం ఖాయం**

ఈ నెల 12 నుంచి జరగనున్న బడ్జెట్ సమావేశాలకు మాత్రం హాజరుకావాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ నేతలకు తెలియజేసినట్లు సమాచారం. పార్టీ శాసనసభ పక్ష సమావేశాన్ని హైదరాబాద్ లో నిర్వహించనున్నట్లు ప్రకటన రావడంతో కేసీఆర్ అసెంబ్లీకి రావడం ఖాయమైనట్లేనని తెలుస్తోంది. ఒకవేళ కేసీఆర్ బడ్జెట్ సమావేశాలకు హాజరు కాకపోతే ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ లోనే శాసనసభా పక్ష సమావేశం జరిగేదని పార్టీ నేతలు చెబుతున్నారు.

**అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై**
**ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం**

బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనేందుకే కేసీఆర్ హైదరాబాద్ వస్తున్నారని.. అందుకే ఇక్కడే పార్టీ ఎమ్మెల్యేల సమావేశం ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశా నిర్దేశం చేయనున్నారని, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కాంగ్రెస్ సర్కార్‌ను ఎండగడుతారని చర్చ సాగుతోంది.

**12 నుంచి బడ్జెట్ సమావేశాలు మొదలు**

12వ తేదీ నుంచి మొదల్యే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 27 వరకు జరిగే అవకాశం ఉంది. బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగానే గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మరుసటి రోజు రెండు సభల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదం తెలుపుతారు. కానీ, బడ్జెట్ ఏ రోజు ప్రవేశ పెడుతారు, పద్దులపై ఎన్ని రోజులు చర్చిస్తారు అనే అంశాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

# ఈ నెల 16న... వరంగల్ లో రేవంత్ సభ

వరంగల్ మార్చు 9 (నిఘా న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 16న రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గ అభివృద్ధికి దాదాపు రూ.800 కోట్లతో వివిధ పనులు ప్రతిపాదించగా, వాటన్నింటికీ సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి మహర్దశ పట్టనుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సీఎం శంకుస్థాపనల అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.



అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన స్టేషన్ ఘన్‌పూర్‌లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఎమ్మెల్యే కడియం వివిధ ప్రపోజల్స్ పెట్టారు. ఇందులో ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్లు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్‌లు ఉన్నాయి. వీటన్నింటినీ దాదాపు రూ.800 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.

**వంద పడకల ఆస్పత్రి..**

ఇందులో ప్రధానంగా నియోజకవర్గ కేంద్రమైన స్టేషన్ ఘన్‌పూర్‌లో వంద పడకల ఆసుపత్రి, జఫర్‌గడ్ మండలం కోనాయిచలం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బంజారా భవన్, ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజన్ ఆఫీసెస్ కాంప్లెక్స్, విద్యుత్ డివిజన్ ఆఫీస్, 5 సబ్ స్టేషన్లకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు.

నియోజకవర్గంలోని మండలాల వారీగా ఎంపిక చేసిన గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా మంజూరైన రోడ్లతో పాటు నూతనంగా ఏర్పడిన చిల్పూర్, వేలేరు మండలాల్లో ఎంపీడీవో కార్యాలయాలు, ఆయిల్ సీడ్ ప్రాసెసింగ్ యూనిట్, బంజారా భవన్, ఐటీడీఏ రోడ్డు పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేయనున్నారు. ఇలా మొత్తంగా రూ.800 కోట్లతో 14 శాఖలకు సంబంధించిన 24 అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టనున్నారు.

నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు పూర్తయిన తరువాత, భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ బహిరంగ సభకు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఇతర ఎమ్మెల్యేలు హాజరు కానున్నారు. పొలిటికల్ మైలేజ్ వచ్చేలా దాదాపు 40 వేల మందితో సభ సాగించేందుకు సన్నద్ధ మవుతున్నారు.

**శివునిపల్లి శివారులో ఏర్పాట్లు**

ఈ మేరకు బహిరంగ సభ నిర్వహణకు స్టేషన్ ఘన్‌పూర్ సమీపంలో పాలకుర్తి-ఘన్‌పూర్ రోడ్డులోని శివునిపల్లి శివారులోని స్థలాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా స్థాయి అధికారులతో కలిసి పరిశీలించారు. దాదాపు 30 ఎకరాల మేర స్థలం ఉండగా సభా స్థలాన్ని ఖరారు చేసి ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేస్తున్నారు. భద్రతా పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆఫీసర్లకు సూచించారు.

# 12న.. వైసిపి యువత పోరు

● అబద్ధపు ప్రచారంతో అధికారం: మాజీ మంత్రి చెల్లుబోయిన ● సూపర్ సిక్స్ అమలు చేయకపోతే ఊరుకునేది లేదు : జక్కంపూడి

**కోరుకొండ, మార్చి 9 (నిఘా న్యూస్):** ఫీజు రీయింబర్స్ మెంట్, నిరుద్యోగ భృతి అమలు పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ ఈనెల 12వ తేదీన 'యువత పోరు' పేరిట కలెక్టర్ కార్యాలయం దగ్గర ఆందోళన చేయనున్నట్లు వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు ,మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా చెప్పారు. పేదల అభ్యున్నతి కోసం నెలకొల్పిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుక సందర్భంగా అన్ని మండలాల్లో వేడుకలు నిర్వహించిన అనంతరం కలెక్టర్ కార్యాలయం దగ్గర యువత పోరు ఆందోళన చేసి,వినతి పత్రం అందజేయ నున్నట్లు వారు చెప్పారు. విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు పాల్గొనాలని కోరారు. యువత పోరు పోస్టర్ ను కార్తికేయ ఎనక్లేవ్ లోని జక్కంపూడి రాజా నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు ఆవిష్కరించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, అడపా అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటివరకు ఫీజు రీఇంబర్స్మెంట్ చేయక పోవడం దారుణమని విమర్శించారు.

నిరుద్యోగులకు మూడు వేల రూపాయలు భృతి ఇస్తామని హామీ ఇచ్చి ఇంకా అమలు చేయలేదన్నారు. తల్లికి వందనం పేరిట ఎంతమంది పిల్లలుంటే అంతమందికి రూ.15 వేలు చొప్పున ఇస్తానని చెప్పిన చంద్రబాబు ఇంతవరకు ఎందుకు అమలుచేయలేదని చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ ప్రశ్నించారు. గ్రూప్ సి పరీక్షలకు సంబంధించి గందరగోళ పరిస్థితులు సృష్టించారని, ఇక నిరుద్యోగ భృతి కూడా అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. ఫీజు రీ ఇంబర్స్ మెంట్ అమలు చేయక పోవడం వలన విద్యార్థులు నానా బాధలు పడుతున్నా రని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగ భృతికి సంబంధించి బడ్జెట్




లో ప్రస్తావన లేదన్నారు. విద్య వైద్య రంగాలను కూటమి ప్రభుత్వం నీరు గారుస్తోందన్నారు. విద్యార్థులు, యువత సమస్యలను పరిష్కరించాలని, హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ 12వ తేదీన యువత పోరు పేరిట ఆందోళన చేపట్టనున్నట్లు చెప్పారు. ఎంతో గొప్పగా చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి తీరాలని జక్కంపూడి రాజా డిమాండ్ చేసారు.



అంబర్ పేట పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న శ్రీ సాయి ల్యాబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి బీపీ, షుగర్ టెస్టులను ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఎం యు ఆర్ ప్రసాద్ రావు, గైనకాలజిస్ట్ డాక్టర్ స్వాతి లు రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు.

- అంబర్‌పేట, మార్చ్ 9(నిఘా న్యూస్):



జపాన్ కరాటే అసోసియేషన్ అధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ అంబర్ పేట ప్రేమ్ నగర్ ప్లే గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లకు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో సెన్సెయ్ రాపోలు సుదర్శన్, ఏపీ, టీజీ చీఫ్ ఎగ్జామినర సెన్సెయ్ బి. విశ్వనాథం,టీజీ ఆర్టీసీ కరాటే కోచ్ ఫర్ లేడీ కండక్టర్స్, సెన్సే దామోదర్ నాయక్ పి.ఆర్.ఓ,కోచ్ బి నవీన్ నాయక్,మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

- అంబర్‌పేట, మార్చ్ 9(నిఘా న్యూస్)

## రిపబ్లికన్ పార్టీ కార్యాలయం ఏర్పాటు



**గోకవరం, మార్చి 9 (నిఘా న్యూస్):** రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు పిట్టా వరప్రసాద్ ఆధ్వర్యంలో విజయవాడ రెవెన్యూ కాలనీ, సిద్ధార్థ నగర్‌లో, రాష్ట్ర కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నిర్మాణం, సభ్యత్వాలు పెంపుదలపై చర్చించారు. ఏప్రిల్ నెలలో కృష్ణ జిల్లా మచిలీపట్నంలో రాష్ట్ర కార్యవర్గం సమావేశం జరపాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టే బాబి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొడ్డ నాగమల్లి రాజు, కృష్ణాజిల్లా పార్టీ అధ్యక్షులు పాము వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షులు పి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల ఐక్యతతోనే బహుజన రాజకీయ పోరాటం

### కుల సంఘాల ఐక్య వేదిక సమావేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ నేతలు



**ములుగు, మార్చి 9 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రం రిటైర్డ్ ఉద్యోగుల భవన్ లో ఆదివారం సామాజిక న్యాయ వేదిక నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశం పోరిక శ్యామల్ నాయక్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులుగా న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యేషబోయిన సాంబయ్య యాదవ్ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ ల ఐక్యత ద్వారానే బహుజన రాజ్యం వస్తుందని బీసీ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాడపు దేవేందర్ కుమ్మరి, రఘు ముదిరాజ్,పద్మశాలి సంఘం కంద కట్ల సారయ్య మున్నూరు కాపు రాణా ప్రతాప్ పేరుక సంఘం వక్కల నర్సయ్య పెట్టెం మల్లికార్జున్ యాదవ సంఘం మర్రి గట్టయ్య సింగర బోయిన సమ్మయ్య యాదవ్ ఏల్పుల బుచ్చన్న యాదవ్ ముస్లిం నాయకులు,యాసిన్ లంబాడీ సంఘం బాలాజీ నాయక్ మాదిగ సంఘం నుండి దూ దపాక రాజేందర్, వడ్డెర సంఘం నుండి గండి కోట వెంకట్,కుమార్ తదితర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు



**ఉప్పల్, మార్చి 9( నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం కుమారి యుక్త రెడ్డి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. కోమలాల, లలిత హారతి, గరుడ గమన, జతిస్వరం,దశావతరం, బృందావన నిలయే, మహాగణపతిమ్, మూషిక వాహన, బ్రహ్మాంజలి, కుండాపై దీపాలతో నృత్యం అంశాలను నేహా, శాన్వి, కృతిక, అక్షయ, రూప, అన్విక, రుహిక ప్రియా, షణ్ముఖ ప్రావీణ్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# 11న.. ఉప్పల్‌కు రానున్న మంత్రి శ్రీధర్ బాబు

● రూ.43.27 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించనున్న మంత్రి ● మీడియా సమావేశంలో వెల్లడించిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, మార్చి 9 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో అభివృద్ధినే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపట్టే సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో రాష్ట్రం అన్ని రంగాలలో పురోగతిని సాధిస్తుందన్నారు. ఉప్పల్, రామంతాపూర్ డివిజన్‌లో రూ.43.27 కోట్ల నిధులతో చేపట్టే పలు అభివృద్ధి పనుల శంఖు స్థాపనకు రాష్ట్ర మంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ నెల 11వ తేదీ మంగళవారం రానున్నట్టు గా చెప్పారు. ఆదివారం ఉప్పల్ లోని వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇంఛార్జి పరమేశ్వర్ రెడ్డి, చర్లపల్లి, ఉప్పల్ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి మందు ముల రజితా రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు.రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకు పోతుందన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో రూ.240 కోట్లతో పలు అభివృద్ధి పనులను చేపట్టినట్లుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్ లో రూ.43.27 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనుల శంఖు స్థాపన ఈనెల 11న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేయనున్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి తౌఫిక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అగి రెడ్డి కృష్ణ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ ,ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ సుర్వి మురళి గౌడ్ ,తవిడబోయిన గిరి బాబు, శ్రవణ్ రెడ్డి, హెచ్ ఆర్ మోహన్ ,గరిక సుధాకర్, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి లింగంపల్లి రామకృష్ణ ,తెల్కల మోహన్ రెడ్డి, కొంపల్లి బాలరాజ్ అమరేశ్వరి ,ఆగం రెడ్డి ,ఉప్పల్ రామంతాపూర్, చిల్కానగర్, నాచారం ,హబ్సిగూడ ,మల్లాపూర్ ,కాప్రా డివిజన్ అధ్యక్షులు రఫీక్ ,రాజేష్ ముదిరాజ్ ,శ్రీకాంత్ గౌడ్ ,నాగ శేషు ,సాయి గౌడ్ విజయ్ కుమార్ గద్దం యాదగిరి దేవి రెడ్డి ఆగం రెడ్డి ,ఉపేందర్ రెడ్డి ,సల్ల ప్రభాకర్ గౌడ్ భాస్కర్ రెడ్డి ,పీరంభి నాగూర్ పాష ,ధర్మ నాయక్ , కిషోర్ మల్లికార్జున్ అమర్ ,మహేష్ ముదిరాజ్ వర్కాల మదన్ గౌడ్ రాజేష్ ఖాజా ,సత్యం శ్రీరాములు ,జంగయ్య కిరణ్ ,రాధా కృష్ణ, అన్వర్ మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

# ఆర్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం




**మేడిపల్లి, మార్చి 9 (నిఘా న్యూస్):** మహిళలు, చిన్నారుల ఆరోగ్యాన్ని ప్రోత్సహించేందుకు ఆర్.వి ఫౌండేషన్, బాలాజీ నగర్, వెల్ఫేర్ అసోసియేషన్, మిరాకిల్ హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ప్రజల అపూర్వ స్పందనతో విజయవంతమైంది. ఈ ఉచిత వైద్య శిబిరం గణేష్ మండపం, బాలాజీ నగర్ కాలనీ, పీర్జాదిగూడలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం వరకు జరిగింది. శిబిరానికి అనేక మంది మహిళలు, పిల్లలు హాజరై ఉచిత వైద్య పరీక్షలు, ఆరోగ్య సలహాలు, ఔషధాలు పొందారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు, ఆరోగ్య నిపుణులు వివిధ ఆరోగ్య సమస్యలపై ప్రాథమిక వైద్య పరీక్షలు, రక్తపరీక్షలు, రక్తపోటు, షుగర్ టెస్ట్‌లు, పోషకాహార సూచనలు అంద జేశారు. ప్రత్యేకంగా, మహిళలకు గైనకాలజీ, శిశువులకు పీడియాట్రిక్ సేవలు అందించడంతో పాటు, ఆరోగ్యపరమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి మాట్లాడుతూ మహిళలు, పిల్లల ఆరోగ్య పరిరక్షణ మా ప్రధాన లక్ష్యం. ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా అనేక మంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించగలగడం ఆనందంగా ఉందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు ఇలాంటి మరిన్ని వైద్య శిబిరాలను నిర్వహించేందుకు మేము కట్టుబడి ఉంటామన్నారు. ఈ సేవలను ఉపయోగించుకున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. భవిష్యత్తులో ఇంకా విస్తృతంగా ఆరోగ్య కార్యక్రమాలను చేపడతామని హామీ ఇస్తున్నామన్నారు.వైద్యుల సేవలకు ప్రజలు విశేషంగా స్పందించారు. పీర్జాదిగూడ ప్రాంత ప్రజలు ఫౌండేషన్, మిరాకిల్ హాస్పిటల్, బాలాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్.వి ఫౌండేషన్ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తోంది. భవిష్యత్తులో పీర్జాదిగూడ లోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పన్నాల శ్రీనివాస్ రెడ్డి, బండి శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్, ఎన్ ఎన్ కె దుర్గ, బాలాజీ నగర్ కాలనీ కమిటీ సభ్యులు, హాస్పిటల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ లోని ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో...

# సమస్యలు పరిష్కారించాలని సిపిఎం డిమాండ్



**కూచిపూడి, మార్చ్ 9(నిఘా న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలపై పరిశీలనలో భాగంగా సిపిఎం పార్టీ మొవ్వ మండల బృందం ఆధ్వర్యంలో మొవ్వ మండలం పెదపూడి గ్రామ పంచాయతీలో ఉన్న జగనన్న కాలనీ, దళిత పేటను సందర్శించడం జరిగింది. కాలనీలో స్థానిక ప్రజలను కలుసుకుని సమస్యలను అడిగి తెలుసు కోవడం జరిగినది స్థానిక ప్రజలు జగనన్న కాలనీలో త్రాగునీటి సమస్య, ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులు, విద్యుత్ సమస్యలు ఉన్నాయని పార్టీ బృందానికి వివరించడం జరిగినది. గత మూడు సంవత్సరాల క్రితం జగనన్న కాలనీకి 238 మందికి ప్లాట్లు ఇవ్వడం జరిగినది దీనిలో 100 మంది నిర్మాణాలు చేపట్టగా 40 కుటుంబాలు నివాసం ఉంటున్నారు వీరంతా కూలి పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. కాలనీలో నెలకొని ఉన్న త్రాగునీటి సమస్యలను పరిష్కారానికి వాటర్ పైపులైన్ నిర్మాణం చేపట్టిన పైపులకు కనెక్షన్ ఇవ్వలేదు ఇంకా నాలుగు బజార్లకు పైపులైన్ వాటర్ ఇవ్వవలసి ఉన్నది. వాటర్ ట్యాంక్ నిర్మాణం కూడా చేపట్టలేదు. వర్షాకాలం వస్తే ఆరు నెలల పాటు మురుగునీరు నిల్వ ఉంటుంది దీనివలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాలనీ సమస్యలు పరిష్కారం కోసం గత మూడు సంవత్సరాల నుంచి మండల కార్యాలయాల వద్ద, కలెక్టర్ ఆఫీసుల వద్ద స్పందన కార్యక్రమాల ద్వారా కాలనీ వాసులు అర్జీలు సమర్పించిన ఇంతవరకు ఎటువంటి చలనం లేదు. కాలనీలో ప్లాట్లుకు లెవెలింగ్ చేయలేదు కాలనీలో 30 ఇంకుడు గుంటలకు శాంక్షన్ అయి ఉన్న ఇంతవరకు నిర్మాణం చేపట్టలేదు. వెంటనే పెదపూడి జగనన్న కాలనీలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం కోసం అధికారులు స్థానిక ఎమ్మెల్యే , ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని సిపిఎం పార్టీ బృందం డిమాండ్ చేస్తుంది. అలాగే దళిత పేటలో ఉన్న స్మశానానికి రహదారి అసౌకర్యంగా ఉంది వర్షాకాలం వస్తే ఎవరైనా చనిపోయినప్పుడు స్మశానానికి వెళ్లడానికి బురద మయంగా ఉన్న రోడ్డుపై తీసుకు వెళ్ళవలసిన పరిస్థితులు ఉన్నాయి వెంటనే రోడ్డు అభివృద్ధి చేయాలని ఎస్సీ ఎస్టీ నిధుల ద్వారా నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించని పక్షంలో ఈనెల రెండవ వారంలో సచివాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శీలం నారాయణరావు, మండల కమిటీ సభ్యులు కాకి రాజశేఖర్, పార్టీ సభ్యులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, పార్టీ సీనియర్ నాయకులు అయినంపూడి వెంకటేశ్వరరావు, స్థానిక కాలనీవాసులు బి శ్రీనివాసరావు, తోట సాంబశివరావు, ఎస్ కే భాష, అమృతం కోటేశ్వరరావు, కాకి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణానగర్‌లో పర్యటించిన కార్పొరేటర్ ప్రభుదాస్



**మౌలాలి, మార్చి 9(నిఘా న్యూస్):** మీర్పెట్ హెచ్‌బి కాలనీ డివిజన్ కృష్ణనగర్ కాలనీలో స్థానికంగా నెలకొన్న పలు సమస్యలపై కాలనీలో స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ ఆదివారం పర్యటించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై కాలనీలో పర్యటించి వివిధ సమస్యలపై చర్చించి పరిష్కార దిశగా ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లారెడ్డి, సెక్రటరీ దేవిరాజ్, ప్రభాకర్ రెడ్డి, కిష్టారెడ్డి, బాలరాజు, బ్రహ్మాచారి, అనంత చారి, ఎం ఎస్ ఎన్ మూర్తి, శ్రీనివాస్, అంజయ్య గౌడ్, జయమ్మ, సుజాత, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జాన్స్ లూథరన్ దేవాలయంలో మహిళా దినోత్సవం



**గోకవరం, మార్చి 9 (నిఘా న్యూస్):** గోకవరం సెయింట్ జాన్స్ లూథరన్ దేవాలయంలో ఆదివారం గురు మండల అధ్యక్షులు రెవరెండ్. వారా జాషువా అధ్యక్షతన స్త్రీల సమాజం అధ్యక్షులు వారా మెర్సీ జాషువా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. మొదటగా కేక్ కట్ చేసి ఒకరికొకరు నోరు తీపి చేసుకున్నారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు పినిపే రత్నం,యండమేల్లి నూకరత్నంను పూలమాలతో,బొకేలతో,శాలువాతో మెమెంటో ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మెర్సీ జాషువా,ఉపాధ్యక్షులు జి సౌదామణి, సెక్రెటరీ గునిపే స్వర్ణలత, ట్రెజరర్ మాండ్రు ప్రమీల మాట్లాడుతూ ప్రతి సంవత్సరము మన సంఘంలో స్త్రీలను గౌరవించడం సాంప్రదాయంగా వస్తుందని,అదే వర వడి కొనసాగిస్తూ ఈ సంవత్సరం ఘనంగా చేయడం చాలా ఆనందంగా ఉన్నదని,ప్రస్తుత ఆధునిక యుగంలో మహిళలు అన్ని రంగాల్లో పట్టు సాధించి ముందుకు రాణించాలని, ఏ సమాజం అయితే మహిళను ఉన్నతంగా చూస్తుందో ఆ సమాజం అభివృద్ధి వైపు దూసుకు పోతుందని, మహిళలందరూ పురుషులతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ సంఘంలో మమ్మల్ని గుర్తించి ఇట్టి రీతిగా సన్మానించడం ఆనంద దాయకంగా ఉన్నదని,ఇంత చక్కని అవకాశం కల్పించిన జాషువాకు, స్త్రీల సమాజం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా స్త్రీల సమాజము మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక పాట ఆలపించారు. సంఘానంతటికీ స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి అండ్ ఎల్ సి సి సభ్యులు,స్త్రీల సమాజం, సంఘస్తులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ సంఘం నూతన కమిటీల నియామకం

**రామంతపూర్, మార్చి 9 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కొక్కొండ బ్రహ్మచారి ఆధ్వర్యంలో ఉప్పల్ లోని 10డివిజన్ల అధ్యక్ష కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. రామంతపూర్ లక్ష్మీనారాయణ కాలనీలో జరిగిన సమావేశంలో ఉప్పల్ నియోజకవర్గ 10డివిజన్ల కమిటీలను ఎన్నుకు న్నారు. ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ వేములవాడ మదన్మోహన్ చారి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బోజు బిక్షపతి చారి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు రాళ్ల బండి విష్ణు చారి, గ్రేటర్ ప్రధాన కార్యదర్శి పర్వతం శ్రీనివాస్ చారి, కోశాధికారి శ్రీనివాస్ చారి, ప్రచార కార్యదర్శి కొప్పోజు రాములు చారి, ఉప్పల్ కోశాధికారి కొడపర్తి గోపి చారి, గ్రేటర్ హైదరాబాద్ మహిళా ప్రధాన కార్యదర్శి కవితా చారి తదితరులు పాల్గొని 10 డివిజన్ అధ్యక్ష కమిటీలు పాల్గొన్నారు. గ్రేటర్ లో ఉన్న అన్ని నియోజకవర్గాలకు కమిటీలు వేసి రాష్ట్ర విశ్వబ్రాహ్మణులను ఐక్యమత్యం చేయాలని తీర్మానించారు.





## బాలికల వసతి గృహానికి ఏమ్మెల్యే శంకుస్థాపన

**వరంగల్ మార్చి 9 (నిఘా న్యూస్):** నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహ ప్రాంగణంలో నూతన భవన నిర్మాణానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన చేసి అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గిరిజన బాలికల వసతి కోసం కోటి యాభై ఏడు లక్షల రూపాయలతో విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చదువుకోవడానికి అన్ని సౌకర్యాలతో కూడిన అదునాతన భవనం నిర్మించ బోతున్నామని విద్యార్థినుల చదువు కోసం అన్ని రకాల సహాయ సహకారాలు అందించి వారి విద్యాభివృద్ధికి తొడ్పడతా నన్నారు. బాలికలు మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని అన్నారు. పాఠశాల వంటశాల భోజనశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. కోతుల బెడద లేకుండా ఉండటానికి హాస్టల్లో ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దుర్గంధం వెదజల్లే ప్రాంతంలో... మధ్యాహ్న భోజనం పంపిణీ ఏర్పాటు

### జిహెచ్ఎంసి అధికారుల తీరుపై సామాజిక కార్యకర్తల మండిపాటు



**అంబర్‌పేట, మార్చ్ 9(నిఘా న్యూస్):** మూత్ర విసర్జన చేసే ప్రాంతంలో అధికారులు రూ.5భోజన పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల సర్వత్ర అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. అంబర్ పేట మండల రెవెన్యూ కార్యాలయం పక్కన సిపిఎల్ గోడను ఆనుకొని ఉన్న స్థలంలో భోజన పంపిణీ కేంద్రం కోసం జిహెచ్ఎంసి ఓ గదిని నిర్మించింది. గత కొంతకాలంగా ఈ గదికి తాళం వేసి ఉండడంతో దారిన వెళ్లేవారు. ఇక్కడ మూత్ర విసర్జన చేస్తున్నారు. దీనికి ఎదురుగానే వైన్ షాప్ ఉండడంతో మద్యం తాగిన వారు కూడా గది పక్కన ఉన్న ఖాళీ స్థలంలో మూత్ర విసర్జన చేస్తున్నారు. దీంతో ఇక్కడి పరిసరాలలో తీవ్రమైన దుర్గంధం వెలువడుతుంది. ఈ పరిస్థితుల్లో ఎలాంటి ఆలోచన చేయకుండా జిహెచ్ఎంసి అధికారులు ఇటీవల మండల రెవెన్యూ ఆఫీస్ పక్కన ఉన్న గదిలో రూ.5 భోజన కేంద్రాన్ని ప్రారంభించారు. ఒకపక్క మూత్ర విసర్జన, మరోపక్క దుర్గంధం వెదజల్లే ఈ ప్రాంతంలో భోజన కేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల సామాజిక కార్యకర్తలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.రూ. 5 భోజనం తినే పేదలు ఈ దుర్గంధంలో నిలబడి ఎలా భోజనం చేస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. ముందు వెనుక ఆలోచించకుండా, పరిసరాలను శుభ్రం చేయించకుండా భోజనం పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన జిహెచ్ఎంసి అధికారుల తీరుపై వారు మండిపడుతున్నారు.

## మక్తల్ టౌన్‌లో వాహనాల తనిఖీలు



**నారాయణపేట, మార్చ్ 9 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మక్తల్ టౌన్ లో ఆదివారం వాహనాలకు నెంబర్ ప్లేట్, సరైన ధ్రువ పత్రాలు లేని వాహనాల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 15 ద్విచక్ర వాహనాలను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మక్తల్ పోలీసులు మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. అలాగే వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పనిసరిగా వేయించుకోవాలని తెలిపారు. వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకపోవడం వల్ల ఎక్కువ దొంగతనాలు అయ్యే అవకాశం ఎక్కువ ఉందని తెలిపారు. కావున తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు వేయించుకోవాలని సూచించారు. వాహనదారులు వాహనాలకు సరైన పత్రాలు తప్పకుండా కల్గి ఉండాలని తెలిపారు. అలాగే వాహనదారులు కింది ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని అధికారులు తెలిపారు.

## మంచినీటి పైపులైన్ పనులు ప్రారంభం



**పెబ్బేరు, మార్చి 9 (నిఘా న్యూస్):** వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారంతో పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో మంచినీటి కష్టాలు తీర్చడానికి పైపులైన్ పనులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్టాండ్ నుంచి జమ్ములమ్మ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన కొత్త ఇళ్లకు పైపులైన్, అలాగే గ్రామ పంచాయితీ దగ్గర నుంచి బండమీది ఇళ్లకు కొత్త పైపులైన్ చేసి తాగునీరు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంధం, రాముడు, పుల్లూరు జైపాల్ రెడ్డి, శ్యామ్ సుందర్ గౌడ్, భాస్కర్ రెడ్డి, గంధం నాగరాజు, పెద్దమన్నెం, వెంకటేష్, రాజేష్, సాయిప్రసాద్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

### శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, మార్చి 9 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తమ అంతిమ లక్ష్యం అని,శ్రీ కృష్ణ యూత్ సభ్యులు ఎప్పుడు ఇలాంటి మరిన్ని సేవ కార్యక్రమాలతో ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఆదివారం శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని మధుర నగర్ నందు కేర్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపును ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎంతో మంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతూ అనేక రోగాల బారిన పడుతున్నారని, రోగికి వచ్చిన వ్యాధిని గుర్తించలేక హాస్పిటల్‌కి వెళ్లే స్థోమత లేక దుర్భరమైన జీవితం గడుపుతూ ప్రాణాలను పోగొట్టు కుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. కుటుంబ పోషణలో భాగంగా రోజు కూలి పనులకు వెళ్లి సరైన ఆహారం లేక ఈ కాలుష్యం వలన రోగాల బారిన పడుతున్నారని,అలాంటి వారికి వెన్నుదన్నుగా శ్రీ కృష్ణా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య సేవలు అందించడం చాలా గొప్ప పరిణామం అని అన్నారు. అంతే కాకుండా ప్రతి ఒక్కరూ మద్యపానానికి దూరంగా ఉండాలని చెడు అలవాట్లకు బానిసలు కాకుండా తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తక్షణమే స్పందిస్తామని హామీనిచ్చారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అవసరం ఉన్న అన్ని రకాల వైద్య సేవలను అందించాలని అందుకు మా వంతు సహకారం ఉంటుందని కేర్ హాస్పిటల్స్ డాక్టర్లను కలిసి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్ గౌడ్,యాదగిరి, శశాంక్ రావు,వెంకటేష్ గౌడ్, నర్సింగ్ రావు, మూర్తుజా, గోపాల్, సంగమేష్, నర్సింహ, దేవేందర్, కిరణ్, శివ, లడ్డు, సాయినాథ్, నవీన్, దిలీప్, చిన్న, సాయి, గిరి, రాకేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# జిమ్ కు వెళ్లండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి

### మహేశ్వరం బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్



మహేశ్వరం, మార్చి 9(నిఘా న్యూస్): జిమ్ కు వెళ్లండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలోని మంఖాల్ చౌరస్తాలో గుండ్యాల శ్రీకాంత్ శశి లకు సంబంధించిన నూతన ఎం.ఎస్ ఫిట్నెస్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అందెల శ్రీరాములు యాదవ్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు, మాజీ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో యోగా, ధ్యానం, ఫిట్‌నెస్ వంటి అంశాలకు ప్రాధాన్యం పెరుగుతోందన్నారు. బిజీ లైఫ్‌స్టైల్ వల్ల చాలా మంది బరువు పెరిగిపోతున్నారు. మానసిక టెన్షన్లు కూడా,హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీసి, ఊబకాయం వచ్చేలా చేస్తున్నాయి. అందుకే,బరువు తగ్గించుకోవడం అనేది ఇప్పుడు ప్రాధాన్య అంశంగా మారిపోయింది. జిమ్ కు వెళ్ళి ఎక్సర్సైజులు చేసి ఆరోగ్యాలను కాపాడుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శివకుమార్ గౌడ్, రాజమోని రాజు ముదిరాజ్, బాకీ విలాస్, బీజేవైఎం అధ్యక్షులు బరిగెల రాకేష్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు ఆంజనేయులు, కుక్కల కృష్ణ, దొంత్రమోని రాజు, బరిగెల శ్రీధర్, జిల్లా దిశా కమిటీ సభ్యులు అంబోజి శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ షాపురం ప్రశాంత్, బిజెపి, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# పట్టాలు అందుకున్న విద్యార్థులు



**పహాడీషరీఫ్, మార్చి 9(నిఘా న్యూస్):** విద్యార్థులకు చదువుతోపాటు సృజనాత్మకత పెంపొందించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని యువన్ హై స్కూల్ లక్ష్మని స్కూల్ చైర్మన్ తాటి మహేష్, స్కూల్ డైరెక్టర్ కం ప్రిన్సిపల్ తాటి సుజాత అన్నారు. అంతర్జాతీయ మహిళల దినోత్సవ సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ యువన్ హై స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. నర్సరీ నుండి ఏడవ తరగతి వరకు గల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకలలో పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో ఆట, పాటలు, నృత్య కళా నైపుణ్యంతో, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరిని అలరించారు. ఈ వేడుకలకు స్థానిక నాయకులు షేక్ జహంగీర్, కే లక్ష్మీనారాయణ, ఏనగండ్ల శ్రీధర్ గౌడ్, యంజాల అర్జున్, గుండు నర్సింగ్, షేర్ సింగ్ యోగి,కే శ్రీకాంత్, మనోజ్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు ప్రశంస పత్రాలు, మెడల్స్ అందించి, అభినందించారు. అనంతరం స్కూల్ చైర్మన్ తాటి మహేష్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు చక్కని చదువు అందించడమే స్కూల్ యాజమాన్య లక్ష్మని అన్నారు. గ్రాడ్యుయేషన్ అనేది విద్యార్థులకు ఒక మైలురాయి లాంటిది అని, క్రమశిక్షణతో విద్యార్థులు చక్కని చదువు నేర్చుకొని, వారి భవిష్యత్తుకు మొదటి అడుగుగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కో డైరెక్టర్ సుమ, ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పీవీ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు





**,మేడ్చల్ మార్చి 9(నిఘా న్యూస్):** మేడ్చల్ పట్టణంలోని పాపారాయ విద్యానికేతన్ పాఠశాల 28వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహ రెడ్డి, మాజీ జెడ్పిటిసి జెకే. శైలజ హరినాథ్, మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా మేడ్చల్ పట్టణంలో పాపారాయ విద్యానికేతన్ ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పిందన్నారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు మంచి హోదాలలో ఉద్యోగాలు సంపాదించడం జరిగిందని అన్నారు. విద్యార్థుల క్రమశిక్షణకు మారుపేరుగా పాపారాయ విద్యానికేతన్ పాఠశాల నిలుస్తుందని తెలిపారు.విద్యార్థులు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించేవరకు విశ్రమించవద్దని సూచించారు.ప్రస్తుత సమాజంలో పిల్లలపై జరుగుతున్న అగాత్యలపై తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్, మాజీ కోఆప్షన్ సభ్యురాలు గీత మధుకర్, ఎస్సీ సెల్ ఏ బ్లాక్ అధ్యక్షులు పానుగంటి మహేష్, మేడ్చల్ మండలం ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు పి.గిరిబాబు,జనరల్ సెక్రెటరీ రాధాకృష్ణ, ట్రెజరర్ రమేష్,పాండు,పాఠశాల డైరెక్టర్లు రామేశ్వర్ రెడ్డి, నరసింహులు గౌడ్, ఆంజనేయులు, రాజేందర్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ అనిత ప్రియ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మహాసభకు తరలిన పద్మశాలి సంఘం ప్రతినిధులు

### సంఘం అధ్యక్షులు సకినాల ప్రసాద్



**చిలుకానగర్, మార్చి 9(నిఘా న్యూస్):** హైదరాబాద్ నాంపల్లిలో జరిగిన 17వ అఖిలభారత పద్మశాలి మహాసభలకు చిలుకానగర్ పద్మశాలి సంఘం ప్రతినిధులు ఆదివారం ఉదయం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. సంఘం అధ్యక్షులు సకినాల ప్రసాద్ నేత ఆధ్వర్యంలో ప్రతినిధులు ఆలే నరేంద్ర, బెజగం శ్రీనివాస్, చిన్నం నవీన్ కుమార్, భవనం, పామ్ ఆంజనేయులు, సకినాల చందు, బడుగు రాములు, పుట్టపర్తి నర్సింగ్ రావు, సకినాల కనక దుర్గ ప్రసాద్, సబ్బని సతీష్, సకినాల జైన్, మధు, రాజు తదితరులు సంఘ సభ్యులు తరలివెళ్లి మహాసభల్లో పాల్గొన్నారు. పద్మశాలి కులస్తులు ఐక్యంగా నిలిచి హక్కుల కోసం పోరాటం చేయాలని నేతలు పిలుపు నిచ్చారు. రాజకీయంగా ఎదగడానికి అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని వెల్లడించారు.

## మాతృశ్రీ కాలనీలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం





**శేరిలింగంపల్లి, మార్చి 9 (నిఘా న్యూస్):** మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీనగర్ కాలనీ లో జరిగిన మాతృశ్రీనగర్ కాలనీ క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్-8ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ మాతృశ్రీనగర్ కాలనీ క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్-8 నిర్వహించడం చాలా అభినందించదగ్గ విషయం అని, క్రికెట్ క్రీడా పై ఆసక్తి కలిగిన వారు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగినది. టాస్ వేసి ఆటను ప్రారంభించడం జరిగినది. తదనంతరం ట్రోఫిని ప్రదర్శించడం జరిగినది. కాసేపు క్రికెట్ ఆడి ఉత్సహపరిచారు. క్రీడలు పిల్లలలో దాగిన సృజనాత్మకతను బయటకి వెలుగు దీయడానికి ఎంతగానో తొడపడుతుంది అని, పిల్లలకు చదువుతో పాటు క్రీడలు ఎంతగానో ముఖ్యం అని, క్రీడల తో శారీరక శ్రమ తో పాటు మానసిక ఉల్లాసం కలుగును అని, పిల్లలు చదువులతో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలని అప్పుడే మంచి భావి పౌరులుగా దేశానికి సేవలు అందిస్తారు అని, తల్లిదండ్రులకు, దేశానికి మంచి సేవలు అందించాలని, విద్య అభివృద్ధి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా నా దృష్టికి వచ్చిన మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పారిష్కారం అయ్యేలే తన వంతు కృషి చేస్తానని, నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**మేడ్చల్, మార్చి 9(నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 1974-75సంవత్సరం పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థుల గోల్డెన్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు అంతా ఒకచోట చేరి ఆనాటి మధుర జ్ఞాపకాలను, అనుభవాలను నెమరు వేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయుల చేతుల మీదుగా పూర్వ విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఉపాధ్యాయులు లింగారెడ్డి, మల్లారెడ్డి, యాదగిరి, స్వామి,ప్రభాకర్ రెడ్డిలకు పూల బొకేలు అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరారు. ఈ సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయంగా ఒక లక్ష రూపాయల చెక్కును ఉపాధ్యాయుడు సుబ్బారెడ్డికి అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లక్ష్మణరావు, అరుణ, నాగేశ్వర్ రావు, సత్యనారాయణ రెడ్డి, నరహరి తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు




**అనకాపల్లి, మార్చి 9 (నిఘా న్యూస్):** హైకోర్టు ఆదేశానుసారం ఆదివారం మహాత్మ జ్యోతి రావు పూలే వెనకబడిన తరగతుల పాఠశాల తానాం జూనియర్ కాలేజీలో ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెన్త్ అదనపు జిల్లా జడ్జి ఎన్. శ్రీవిద్య ప్రిన్సిపాల్ సుహాసిని వైస్ ప్రిన్సిపల్ జి.రేష్మ పల్లవి, పరవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్.మల్లికార్జున రావు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ ఏర్పాటు చేయాలి

## అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ సమితి జిల్లా కన్వీనర్ బండి అశోక్



**వరంగల్, మార్చి 9 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోని భారత రాజ్యాంగ నిర్మాతను గౌరవించుకోవాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ సమితి వరంగల్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ బండి అశోక్ డిమాండ్ చేశారు. ప్రతినెల రెండవ ఆదివారం చేపట్టే కార్యక్రమంలో భాగంగా ఆదివారం హన్మకొండ అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేసి జ్ఞానమాలాంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం వరంగల్ పశ్చిమ నియోజక వర్గం శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని కలిసి గ్రేటర్ వరంగల్ పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టి తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ విశ్వ విజ్ఞాని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తాను రాసిన రాజ్యంగం ద్వార భారత దేశంలోని ప్రతీ జీవి నిర్జీవికీ స్వేచ్ఛాతో కూడిన సమాన హక్కులు కల్పించారాని తెలిపారు. ప్రపంచంలోనే ఏ దేశానికీ లేని గొప్పరాజ్యంగాన్ని రూపొందించిన గొప్ప మహానుభావుడైన అంబేద్కర్ ను గౌరవించుకోక పోవడం మన దేశ ప్రజల అజ్ఞానమే అవుతుందన్నారు.

ఇప్పటికైనా పాలక వర్గాలు అంబేద్కర్ విగ్రహాల పరిరక్షణ కోసం నిధులు కేటాయించి సరైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పోతుల కొమ్మలు వంగేటి రాజమౌళి శేషాద్రి నాగులు అంబేద్కర్ డిప్యూటీ తహశీల్దార్ రమేష్ సింగారపు రవిప్రసాద్ దండ్రి శ్రీనివాస్ రైటర్డ్ డీఎస్పీ దామెర నర్సయ్య పి రమేష్ తుప్పరి రంజిత్ మేడ యాదగిరి జక్కుల నర్సింహా గుత్తికొండ నర్సయ్య మందకుమార్ బుజుగుండ్ల అనిల్ పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ రవన్నకు సిపిఐ (ఎం ఎల్) నివాళులు



**నారాయణపేట, మార్చ్ 9 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ భవన్ లో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ రవన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ పార్టీ జిల్లా నాయకులు కాలేశ్వర్ మాట్లాడుతూ కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) దోపిడి పీడనలేని సమ సమాజం నిర్మించాలని, పీడిత తాడిత ప్రజల ముఖ్యంగా ఆదివాసీల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని మనిషిని వేరొక మనిషి వేరొక మనిషిని దోపిడీ చేసే షావుకారి, దొరల, భూస్వాముల, పెట్టుబడి దారి విధానం నశించాలని, సగటు మనిషికి కూడు, గూడు, గుడ్డ, విద్య, వైద్యం సమానంగా అందాలని అసమానతల సమాజం మారి సమా సమాజాన్ని నిర్మించాలని తన శక్తి యుక్తుల్ని ముఖ్యంగా తన జీవితాన్ని సర్వస్వం త్యాగం చేసి 48సంవత్సరాలు అజ్ఞాత జీవితాన్ని గడిపిన ప్రజా పోరాట యోధుడు రవన్న అన్నారు. ఉద్యమ సందర్భంగా వచ్చిన మీత వాద అతివాదులకు వ్యతిరేకంగా ప్రజాపంథాకై పోరు నడిపిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న అన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా, ఆతర్వాత న్యూ డెమొక్రసీ పార్టీకి దాదాపు రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటీ నాయకునిగా ఉన్నాడు ఖమ్మం వరంగల్ పశ్చిమ గోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశబ్దల కాలం పునాదులు వేస్తూ తీవ్రంగా కృషి కొనసాగించారు. అన్న ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు,ప్రశాంత్, వెంకట్ రాములు,పార్టీ టౌన్ కార్యదర్శి, కెంచే నారాయణ, టౌన్ నాయకులు సాదిక్, సలీం, నజీర్, లాలు పి డి ఎస్ యు మైపాల్, రాజు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణం మార్పులతో అనారోగ్య సమస్యలు

## జంగంమ్మెట్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అలేఖ్య



**హైదరాబాద్, మార్చి 9 (నిఘా న్యూస్):** చలికాలం నుంచి వేసవి కాలంలో ప్రవేశించడంతో వాతావరణంలో మార్పులు సంభవిస్తాయి. తద్వారా అనారోగ్యానికి గురి కావడానికి ఆస్కారం ఉంటుంది. కావున ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించవలసిన అవసరం ఉందని నగరంలోని జంగంమ్మెట్ పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ అలేఖ్య వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య నియమావళి పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండవలసిన అవసరం ఉందని సూచించారు. చలికాలం నుండి ఎండకాలంలోకి ప్రవేశించడంతో సూర్యుడి ప్రభావం వల్ల మధ్యాహ్నం పూట ఎండలు. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజామున వరకు చలిగాలులు వీస్తున్నాయి. కావున తద్వారా మానవ శరీరంలో గణనీయంగా మార్పులు సంభవిస్తాయని పేర్కొన్నారు. దీంతో జలుబు, గొంతు నొప్పి, జ్వరం మొదలగు అనారోగ్య సమస్యలు ఏర్పడడానికి ఆస్కారం ఉందని స్పష్టంగా వివరించారు. ఎండాకాలం ప్రారంభమైన వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకుని ఆరోగ్య జాగ్రత్తలు పాటించవలసిన అవశ్యకత ఉందని తెలిపారు. శీతల పానీయాలు తీసుకోక పోవడమే ఉత్తమమని హితవు పలికారు. జంక్ ఫుడ్, బేకరీ ఫుడ్, నిషేధించాలని పేర్కొన్నారు.

కలుషిత నీరు త్రాగకూడదని సూచించారు. పైన సూచించిన అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులకు సందర్శించి డాక్టర్లను సంప్రదించి, డాక్టర్లు సూచించిన సూచనల మేరకు మాత్రలు, ఔషధాలు వినియోగించుకోవాలని కోరారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో కాలానుగుణంగా సంక్రమించే వ్యాధులకు మాత్రలు, ఔషధాలు అందుబాటులో ఉంటాయని స్పష్టంగా వివరించారు. అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి వైద్య సేవలు పొందాలని కోరారు.ఆరోగ్య నియమావళి పాటించి, ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిందు, డాక్టర్ విద్య, హెడ్ నర్స ఆదిలక్ష్మి, నిర్మల ఆనంద్, నర్సింగ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# భావన ట్రస్ట్ భవనంలో మహిళా దినోత్సవ వేడుకలు





**రాజేంద్రనగర్, మార్చి 9(నిఘా న్యూస్):** మానవ సేవే మాధవ సేవా సంస్థ,మైలార్దేవపల్లి డివిజన్ పరిధిలోని శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ సహకారంతో భావన ఋషి నగర్ ట్రస్ట్ భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారత మాతకు వందనం చేసి వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో స్థానికంగా విశేష సేవలు అందించిన మహిళలను ఘనంగా సత్కరించారు. సత్కరించబడిన వారిలో సేవా భారతి మహిళలు, అంగన్వాడీ టీచర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య మహిళా సిబ్బంది, ఆశా వర్కర్లు ఉన్నారు. అంగన్వాడీ టీచర్లు చిన్నారుల పోషణ, విద్యా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నందుకు గాను గౌరవం,ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తూ, వైద్య సహాయం చేస్తున్నందుకు సత్కారం, సేవాభారతి మహిళలు, నిరుపేద మహిళలకు, పిల్లలకు సహాయంగా ఉంటూ సేవా కార్యక్రమాలు చేపడుతున్నందుకు గుర్తింపుతో, ఈ సందర్భంగా సత్కరించబడిన మహిళలు, సమాజ సేవలో భాగం కావడాన్ని గర్వంగా భావిస్తున్నామని మా కృషిని గుర్తించినందుకు చాలా సంతోషం అని ఆనందం వ్యక్తం చేశారు. మహిళా శక్తిని ప్రోత్సహించేలా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని మానవ సేవే మాధవ సేవా సంస్థ ప్రతినిధులు తెలిపారు.

నవ యువ యూత్ క్లబ్, మానవ సేవే మాధవ సేవా సంస్థ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాషీగారి యాదగిరి, రాపోలు సత్యయ్య, సంస్థ చైర్మన్ ఏర్వ కుమారస్వామి, కొంపల్లి జగదీష్, రమేష్ రెడ్డి, దొంత రాజు, గోంత్యాల శ్రీనివాస్, సామల యాదయ్య, సిద్దిరాల రాజ్ కుమార్, హేమలత, మీనాక్షి, ఐ.లక్ష్మి చంద్రకళ, స్వప్న తదితరులు పాల్గొని మహిళా శక్తికి మద్దతు తెలిపారు.



# సూరిబాబు కుటుంబాన్ని పరామర్శించిన శ్రావణ్ రెడ్డి

**ఉప్పల్, మార్చి 9 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు ఆకుల సూరిబాబు తండ్రి హఠాత్తుగా ఇటీవల మరణించారు. ఆదివారం ఆకుల సూరిబాబు ఇంటికి మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి వెళ్లి ఆయనను పరామర్శించి మనోధైర్యం ఇచ్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్, హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి దేవాదాయ, ధర్మదాయ శాఖ డైరెక్టర్ ధర్మేంద్ర నాయక్ (ధర్మా), హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్, హబ్సిగూడ డివిజన్ సెక్రెటరీ పాల్గొన్నారు.

# ఐద్వా-మండల పట్టణ కమిటీల ఎన్నిక



**వలిగొండ, మార్చి 9 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా వలిగొండ మండల, పట్టణ కమిటీలను శనివారం జరిగిన ఐద్వా జనరల్ బాడీ సమావేశంలో జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ ప్రకటించారు. మండల కమిటీని 19మందితో, పట్టణ కమిటీని 11మందితో ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షురాలుగా కర్నాటి మధ్యారాణి మండల కార్యదర్శిగా బూడిద మణెమ్మ ఉపాధ్యక్షులుగా సిర్పంగి నిర్మల,మెట్టు లక్ష్మమ్మ, భూమి మాధవి, సహాయ కార్యదర్శులుగా దుబ్బ లత, శీలం ఇందిర, గర్దాసు నర్మద మండల కోశాధికారిగా కలుకూరి లక్ష్మమ్మ ల తోపాటు మరో 10 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోగా వలిగొండ పట్టణ కమిటీ అధ్యక్షులుగా శీలం ఇందిర, కార్యదర్శుల గర్దాసు నర్మద, ఉపాధ్యక్షులుగా వేముల లలిత, ములుపోజు కవిత,సహాయ కార్యదర్శులుగా కూర మంగమ్మ,అపర్ణ, కోశాధికారిగా ద్యానబోయిన రేణుక లతో పాటు మరో నలుగురు కమిటి సభ్యులుగా ఎన్నికయ్యారు.

# శాయంపేటలో నవగ్రహాల ప్రాణ ప్రతిష్ట



**ధర్మపురి, మార్చి 9(నిఘా న్యూస్):** ధర్మారం మండలం శాయంపేట గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మౌన స్వామి దివ్య ఆశీస్సులతో వేద పండితుల మంత్రోచ్ఛారణలతో గ్రామంలో నవగ్రహాల ప్రాణ ప్రతిష్ట,గ్రామం మధ్యలో బొడ్డు రాయిని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ సాయికుమార్ చెనెల్లి పాల్గొని మొక్కులు చెల్లించి, దేవుని ఆశీస్సులతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కూకట్ల ఓదెలు, ఉపాధ్యక్షు బొడిగె నర్సయ్య, కోశాధికారి చెనెల్లి సతీష్ కుమార్,ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఉపసర్పంచ్ బద్దం శ్యామల తిరుమల్ రెడ్డి, గ్రామ పెద్దలు లక్పతి రెడ్డి, బద్దం గోపాల్ రెడ్డి, రాజిరెడ్డి, చేనెల్లి సత్తయ్య,పూజారి సత్తయ్య, గ్రామపెద్దలు, మహిళా సోదరీమణులు, ప్రజలు, యువతి, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వాహనదారులకు ఉరితాళ్ళవుతున్న కేబుల్ వైర్లు




**నాచారం, మార్చ్ 9 (నిఘా న్యూస్):** రోడ్లపై చిక్కుకుపోయిన కేబుల్ వైర్లు, స్తంభాలకు ప్రమాదకరంగా వేలాడుతూ ఉండటం, వాటిలో కొన్ని నేల నుండి కేవలం నాలుగు అడుగుల ఎత్తులో ఉండటం నగర వ్యాప్తంగా ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో, కాలిబాటలపై వైర్లు పడి ఉండటం పాదచారులకు మరియు ప్రజలకు ప్రమాదం కలిగిస్తోంది. నాచారం లో ఓ వ్యక్తి తృటీ లో ప్రమాదం నుండి తప్పించుకొని స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. నాచారంకు చెందిన ఓ మీడియా ప్రతినిది వైజయంతి వద్ద ద్విచక్ర వాహనం పై వెళుతుండగా తెగిపడిన కేబుల్ వైరు మెడకు చుట్టుకుంది. ఒక్కసారిగా వాహనం అపడంతో ప్రమాదం తప్పించుకున్నాడు. వైరు గొంతుకు బిగుసుకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడ్డాడు. బాధితుడు రాజు కేబుల్ కు సంబంధించిన వారి పై చర్యలు తీసుకోవాలని నాచారం పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారు. నగరంలో విద్యుత్ స్తంభాలపై ఏర్పాటు చేస్తున్న కేబుల్ టీవీ, ఇంటర్నెట్ వైర్లు ప్రమాదకరంగా మారుతున్నాయి. విద్యుత్ స్తంభాలపై కేవలం 4 వరుసలతో మాత్రమే కరెంటు తీగలు ఉంటే, ఆ స్తంభాలపై 20 నుంచి 30 వరుసలతో కూడిన కేబుల్ వైర్లు వేలాడుతూ కనిపిస్తున్నాయి.నగరంలో కమ్యూనికేషన్ వ్యవస్థ పూర్తిగా ప్రైవేటు సంస్థల పరిధిలోనే ఉంది. కేబుల్ టీవీ, ఇంటర్నెట్, సర్వీసు ప్రొవైడర్లు ఎవరికీ వారుగా తమకు కంపెనీకి చెందిన 20 నుంచి 30 తీగలను విద్యుత్ స్తంభాలకు వేలాడదీస్తూ ఏర్పాటు చేస్తున్నారు. ఈ విషయంలో మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి అభ్యంతరాలు చెప్పక పోవడంతో ఇష్టారాజ్యంగా కేబుళ్లు ఏర్పాటవుతున్నాయి. విద్యుత్ శాఖకు చెందిన స్తంభాలపై కేబుళ్లు ఏర్పాటు చేసేందుకు, ఆ శాఖ నుంచి అనుమతి తీసుకుంటారో లేదో తెలియదు. అదేవిధంగా మున్సిపల్ అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోక పోవడంతో కేబుళ్లు విపరీతంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ విషయంలో సమన్వయంతో వ్యవహరించాల్సిన ప్రభుత్వ శాఖలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రమాద ఘటన లు పునరావృతం కాకుండా చూడాలని స్థానికులు కోరారు.



# బోరు మోటర్ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**పలమనేరు, మార్చి 9 (నిఘా న్యూస్):** పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి మండలంలోని కమ్మనపల్లి కస్తూరిభాగాంధీ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బోరు మోటార్ ను పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. గత రెండు నెలలుగా పాఠశాలలో నీటి కొరత ఉండడంతో అధికారులు ఎమ్మెల్యేకు సమస్యను విన్నవించారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన బోరు మోటార్ మంజూరు చేయించారు. రెండ్రోజుల క్రితం పాఠశాల ఆవరణలో బోర్ వేయడంతో నీరు పుష్కలంగా నీరు పడ్డాయి. దీంతో ఇక్కడి కస్తూరిబా పాఠశాలతో పాటు మోడల్ పాఠశాలలోని విద్యార్థినీలకు నీటి సమస్య పరిష్కారమైంది. విద్యార్థుల అవసరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే చొరవ చూపించినందుకు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం ఎమ్మెల్యేను సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని, విద్యార్థులకు అవసమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరిభా, మోడల్, గురుకుల పాఠశాలల హెచ్ఎంలు స్వరూప, అనిత, నాగ జ్యోతిలతో పాటు టీడీపీ నాయకులు కిషోర్ గౌడ్, సుబ్రహ్మణ్యం శెట్టి, రఘు చంద్రగుప్తా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ ప్రధమ వార్షికోత్సవం



**వలిగొండ, మార్చి 9(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజుపల్లి అంబేద్కర్ విగ్రహావిష్కరణ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా గోపరాజుపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ సేన అధ్యక్షులు వల్లమల్ల రత్నయ్య మాట్లడుతూ అంబేద్కర్ తన జీవితం మొత్తం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిసేశారు అంబేద్కర్ లేనిది రాజ్యాంగం లేదని అన్నారు. భారత రాజ్యాంగం అందరు చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సంగిశెట్టి సుందరయ్య ఉపాధ్యక్షులు కట్ట సురేష్, ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి విజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ సంగిశెట్టి రమేష్, సంగిశెట్టి కిష్టయ్య, వల్లమల్ల బిక్షపతి పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల సాయం



**వలిగొండ, మార్చి 9(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం రెడ్లపాక గ్రామానికి చెందిన జువ్వగాని శ్రీను గౌడ్ ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. శ్రీను గౌడ్ వలిగొండ హైస్కూల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యాభ్యాసం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీను వ్యవసాయం చేసేవారు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పిల్లల చదువు కోసం వలిగొండ హైస్కూల్ పదవ తరగతి బ్యాచ్ 1999 – 2000 కి చెందిన మిత్రులందరూ కలిసి మొత్తం 61వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసే ఆదివారం రోజు కొంతమంది మిత్రులు రెడ్లరేపాక గ్రామంలోని వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి మేమున్నాం అనే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ హైస్కూల్ మిత్రులు సయ్యద్ సలీమ్ పాషా, ఏడవెల్లి అనిల్, పోతుగంటి శేఖర్, కాసుల సంజీవ, రాస శ్రీశైలం, దండ శ్రీను, చిర్ర చంద్రి, దేశపాక అశోక్, వద్దేపల్లి విజయ్, కొల్లోజు శ్రీనివాస్, గోపగోని వెంకటేశ్, పాల్వంచ గణేష్, సిరికొండ శ్రీను, దేశపాక సుదర్శన్, దంతూరి విజయ్, దంతూరి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## తహసిల్దార్ అష్రుపున్నీసా బేగం



**బెల్లంకొండ, మార్చి 9(నిఘా న్యూస్):** పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశానుసారం మండల పరిధిలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిర్వహించాలని ఆదేశించారు. ఆయన ఆదేశాలను ప్రకారం ఇకపై ప్రతి సోమవారం తాహసిల్దార్ కార్యాలయంలోని అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వివిధ రకాల శాఖ అధికారులు పాల్గొనే ఈ కార్యక్రమంలో ప్రజలు విరివిగా పాల్గొని వారి సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా మండల తాహసిల్దార్ అష్రుపున్నీసా బేగం సూచించారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**వరంగల్, మార్చి 8 (నిఘా న్యూస్):** డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హనంకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నాయిని నీలిమ రెడ్డి, వారి కుమార్తె నాయిని విష్ణువర్ధన్ గోదా రెడ్డి పాల్గొని డివిజన్లోని పేదలకు ఉచిత మెడికల్ హెల్త్ క్యాంప్ కంటి పరీక్షలను ప్రారంభించారు. అనంతరం నిరంతరం 29 డివిజన్ లో పాటుపడే పారిశుద్ధ కార్మికులను శాలువాతో ఘనంగా సత్కరించి వారికి బహుమతులు అందజేశారు. వారికి భవిష్యత్తులో ఏ లాంటి కష్ట సుఖాలు ఉన్న తమ వంతు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ క్యాంప్ డాక్టర్స్ మల్లికార్జున్ రెడ్డి వెంకటేశ్వరరావు డాక్టర్ సునీత వాసన్ ఐ కేర్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు నల్ల గుంట శ్రీనివాస్ ఎస్బి రఫీ ముపు సతీష్ బొమ్మ సురేష్ పాకాల లక్ష్మణ్ కావేటి దినేష్ ఎండి హలీం ఎస్టీ సలీం సన్ ద్రగిరి సుమన్ కేశరాజు నటేష్ ఓరుగంటి శ్రీకాంత్ కందుకూరి అరుణ కోర్రె ఆషారాణి శ్రీనివాస్ కందుకూరి అరుణ అలువాల స్వరూప రాధా సునీత కటకం సుశీల డివిజన్ ప్రజలు స్థానికులు పాల్గొన్నారు.

## వైభవంగా మల్లికార్జున స్వామి జాతర

### హాజరైన పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్‌చెరు, మార్చ్ 9 (నిఘా న్యూస్):** మండలం భానూరు గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర వేడుకలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది. ఇలాంటి ఉత్సవాలు మన భక్తి, సంప్రదాయాలు, సామాజిక సమైక్యతకు ప్రతీక. గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ భక్తిశ్రద్ధలతో ఈ జాతరను ఘనంగా నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ అనంత పద్మ స్వామి కళ్యాణం



**రామచంద్రాపురం, మార్చి 9 (నిఘా న్యూస్):** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెలలో శనివారం రాత్రి నిర్వహించిన శ్రీ లక్ష్మీ అనంత పద్మ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు, కళ్యాణ మహోత్సవం వేలాది మంది భక్తుల సమక్షంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. రాష్ట్రంలోనే ప్రముఖ ఆలయంగా విరజిల్లుతున్న అనంత పద్మనాభ స్వామి దేవాలయం మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్పూర్ మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, మల్లా రెడ్డి, రవీందర్ రెడ్డి, కొమరయ్య, స్థానిక సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించిన సుధా రెడ్డి

**చంద్రగిరి, మార్చి 9 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లాచంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం కె.వడ్డపల్లి పంచాయతీ అమ్మగారిపల్లిలో వెలసిన శ్రీశ్రీశ్రీ దొనకొండ గంగమ్మ తల్లి ఎంతో మహిమ గలిగిన దేవత అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి టిడిపి మహిళ నేత పులివర్తి సుధా రెడ్డి ఆదివారం అన్నారు. పులివర్తి సుధా రెడ్డి అమ్మగారిపల్లికి చేరుకొని ధ్వజస్తంభ మహా కుంభాభిషేకంలో పాల్గొన్నారు.గ్రామానికి వచ్చిన సుధా రెడ్డికి కూటమి పార్టీల నాయకులు,మహిళలు ఆలయ నిర్వహకులు,గ్రామస్తులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంగళ వాయిద్యాలు నడుమ అర్చకులు వేదమంత్రాలతో ఆలయానికి తీసుకుని వెళ్లారు.అమ్మవారి ప్రత్యేక పూజలలో పాల్గొని అర్చకులచే ఆశీర్వచనాలు పొందారు.సుధా రెడ్డిని శాలువతో సత్కరించి అమ్మ వారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా సుధా రెడ్డి మాట్లాడుతూ గ్రామ సంరక్షణకు దొనకొండ గంగమ్మ కరుణ అన్నివేళలా ఉండాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.గంగమ్మ తల్లికి నిత్య పూజలు చేయడం వల్ల అమ్మవారి శక్తి మరింతగా గ్రామ సురక్షితకు దోహదపడుతుందన్నారు. అమ్మవారి ధ్వజస్తంభ కుంభాభిషేకంలో పాల్గొనటం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించండి

### పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**పలమనేరు, మార్చి 9 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో వాల్మీకులు వెనుక పాటతనాన్ని గుర్తించి రాష్ట్ర అసెంబ్లీలో వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని ప్రతిపాదించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి పలమనేరు నియోజకవర్గం వాల్మీకి నాయకులు ధన్యవాదాలు తెలిపారు. అందులో భాగంగా శనివారం పలమనేరు నియోజకవర్గంలోని వాల్మీకి నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా నాయకులు గణేష్ స్వామి, నాగరాజు, చలపతి, మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి వాల్మీకులు అభివృద్ధికి నోచుకోలేక కొట్టు మిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాల్మీకులను బీసీ, ఏలు గా నే చూస్తూ అభివృద్ధి పరచక గతం రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలప్పుడు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని చెప్పి ఆఖరకు అధికారం వచ్చిన తర్వాత వాల్మీకిలికిచ్చిన హామీని తుంగలో తొక్కుతున్నారని దుయ్యబట్టారు. వాల్మీకుల హక్కుల కోసం గత 50 సంవత్సరాలు నుండి పోరాడుతున్న ఇప్పటి వరకు పట్టించుకోక పోవడం దారుణమన్నారు. పక్క రాష్ట్రమైన కర్ణాటకలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు. కులం మాత్రం బీసీ,ఏ గా ఉన్నప్పటికీ అభివృద్ధిలో మాత్రం ముందడుగు వేయలేక సతమతమవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని అసెంబ్లీలో ప్రస్తావించిన ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, మంత్రి అచ్చన్నా నాయుడులకు వాల్మీకులు ఎప్పుడు రుణపడి ఉంటారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఇప్పటికైనా స్పందించి అంధకారములో కొట్టిమిట్టాడుతున్న వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చి తమ బతుకులు మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలమనేరు నియోజకవర్గం వాల్మీకి సంఘ నాయకులు చిన్నూరు శ్రీనివాసులు, బాలకృష్ణ, మురళి, మంజునాథ్, సుబ్బారాం, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవంలో... కూటమి నేతల కుమ్ములాట..?



### కేవలం బ్యానర్ కే పరిమితమైన టిడిపి జనసేన కూటమిలో కుమ్మలాట అనడానికి ఇదే నిదర్శనమా..?

**మంత్రాలయం, మార్చి 9 (నిఘా న్యూస్):** నియోజకవర్గమైన మంత్రాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, శనివారం, హైకోర్టు సీనియర్ న్యాయవాది బిజెపి కార్య వర్గ సభ్యులు మండల విస్తృత సమావేశం నిర్వహించారు. ఇందుకు ముఖ్య అతిథులుగా రావాల్సిన టిడిపి నాయకులు జనసేన నాయకులు డుమ్మా కొట్టినట్లు మంత్రాలయం నియోజకవర్గం ప్రజలు చర్చించు కుంటున్నారు. ఇదిలా ఉండగా బిజెపి కార్యవర్గ సమావేశంలో టిడిపి జనసేన అందరి ఫోటోలు ఉన్న ఎవరు ఈ కార్యక్రమానికి రాకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. అయితే తిక్కా రెడ్డి కర్నూల్లో మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం, టిడిపి ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి తమ్ముళ్లు మహిళా దినోత్సవం కార్యక్రమం, వారి గ్రామంలోని జరుపుకోవడం, జనసేన నాయకుడు కానరాక పోవడం మంత్రాల నియోజకవర్గంలో చర్చి నియంగా మారిన కూటమిలో కుమ్మలాటనే బహిరంగనే చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉండగా నాడు ఎన్నికల నుండి నేటి వరకు ఆధిపత్య పోరు కోసమే తాపత్రయ పడుతున్నారని ఆరోపణలు బహిరంగని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు.

ఇది ఇలాగే కొనసాగితే మంత్రాలయం నియోజకవర్గం అభివృద్ధి శూన్యమని, మరొక్కసారి, వై.బాలనాగరెడ్డి గెలుపు తథ్యమని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ఆదిపత్య పోరు విడనాడి అందరూ ఏకమై మంత్రాలయం నియోజకవర్గం అభివృద్ధి ప్రజలు కోరుకుంటున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు నిధులు కేటాయించాలి

### నిధుల పర్యవేక్షణ కోసం గ్రీన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**హైదరాబాద్, మార్చ్ 9(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ఈ నెల 12నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణకు బడ్జెట్‌లో కనీసం 10 శాతం నిధులు కేటాయించాలని, ఈ నిధుల వినియోగానికి ఒక ప్రత్యేక గ్రీన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనిఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్‌సిహెచ్ రంగయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన మీడియా తోమాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ సమతుల్యత కోల్పోవడం వల్ల అనేక ప్రకృతి విపత్తులు మానవజాతిని కుదిపేస్తున్నాయి. భారీ వర్షపాతం, ఆకస్మిక వడగండ్లు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అరణ్య సంహారం, కాలుష్యం వంటి సమస్యలు పెరిగిపోతున్నాయి. విభిన్న రంగాల నుంచి ప్రకృతికి నష్టం జరుగుతున్న నేపథ్యంలో సమస్య పరిష్కారానికి ఏక గావాక్ష పద్ధతిలా ఈ గ్రీన్ కార్పొరేషన్ ఉపయోగపడుతుందని రంగయ్య పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు బడ్జెట్‌లో నిధులు కేటాయించడం మాత్రమే కాకుండా, ఆ నిధులను సమర్థంగా వినియోగించేందుకు గ్రీన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని, ఈ కార్పొరేషన్ మానిటరింగ్ తో నిధులను తగిన ప్రదేశాల్లో ఖర్చు చేయవచ్చన్నారు. తరిగిపోతున్న అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు, ఇబ్బంది పెడుతున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు, పారిశుద్ధ్య ప్రాజెక్టులను అమలు చేయడానికి ఈ నిధులను వినియోగించాలి, ప్రత్యేక హరిత ప్రాజెక్టుల రూపకల్పనతో నగరాలు, పట్టణాల్లో హరిత కవరేజీ పెంచేందుకు ఈ నిధులతో 'గ్రీన్ బెల్ట్' ప్రాజెక్టులు చేపట్టాలని కోరారు. బడ్జెట్లో నిధులు కేటాయించి పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రభుత్వం చిత్త శుద్ధి చాటుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వంగా పదే పదే చెబుతున్న సర్కారు ప్రజా భవిష్యత్, మనుగడలో కీలకమైన పర్యావరణానికి ఆ మేరకు నిధులు కేటాయించడం కనీస ధర్మమని రంగయ్య విజ్ఞప్తి చేశారు. ఆ కేటాయింపులు మిగతా రాష్ట్రాలకు మార్గదర్శిగా ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

## మహిళా దినోత్సవ వేడుకల్లో మిస్సెస్ యూనివర్స్




**కీసర, మార్చి 9 (నిఘా న్యూస్):** ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని విశ్వ ఆర్ట్స్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మిస్సెస్ యూనివర్స్ 2022 సృజనకు ఘనంగా సన్మానం చేశారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని విశ్వ ఆర్ట్స్ ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో మిస్సెస్ యూనివర్స్ 2022 సృజన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిస్సెస్ యూనివర్స్ 2022 సృజన మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలోనూ ఇప్పుడిప్పుడు అభివృద్ధిలోకి వస్తున్నారని మరింత అభివృద్ధిలోకి రావాలని, తన వంతు కృషి చేస్తూ, మహిళలకు సహాయ సహకారాలు చేస్తానని అన్నారు. మహిళలు ఇప్పటికే రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రస్తుతం మన దేశంలో బిజెపి ప్రభుత్వంలో రాష్ట్రపతి ద్రౌపతి మూర్ము ఒక మహిళ అని గుర్తు చేశారు. గతంలో ప్రధానమంత్రిగా కొన్ని సంవత్సరాలు ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా భారతదేశానికి సేవలు అందించారని, మహిళలు మరింత అభివృద్ధిలోకి వచ్చినట్లయితే అన్ని రంగాలలో విజయాలు సాధిస్తారని, మహిళలు ఇల్లు చక్కదిద్దడంతో పాటు వాళ్ళు ఏ రంగంలోనైనా ఇల్లు చక్కదిద్దినట్లు ఆ రంగాన్ని చక్కదిద్దుతారని ఎన్నోసార్లు రుజువైందని తెలిపారు.

మహిళా అభివృద్ధికి నా వంతు కృషిగా మహిళలు అభివృద్ధి రంగంలోకి రావడానికి తన వంతు కృషి చేస్తానని ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలలో నన్ను ముఖ్య అతిథిగా పిలవడం జరుగుతుందని అది మహిళా శక్తికి ఒక నిదర్శనమని అన్నారు. స్త్రీలు ఏ రంగంలోనూ తనదైన శైలిలో ఆ రంగాన్ని అభివృద్ధిలో కొనసాగేలా చూస్తారని అన్నారు. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాలలో మన భారత స్త్రీ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికై భారతదేశ మహిళలు ఎందులోనూ తక్కువ గా కాదని తెలియజేశారు. వాసవి క్లబ్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిస్సెస్ యూనివర్స్ 2022 సృజన పాల్గొనడం జరిగిందని, ఆ కార్యక్రమంలో పాల్గొని అవార్డుల ప్రధానం చేయడం జరిగిందని, అనంతరం మిసెస్ యూనివర్స్ 2022 సృజనకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ హైదరాబాద్ నిర్వాహకులు, విశ్వ ఆర్ట్స్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ



**ఘట్ కేసర్ మార్చి 9 (నిఘా న్యూస్):** పలు గ్రామ దేవతల ఆలయాల పునర్నిర్మాణం పనులకు భూమి పూజ చేసిన స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఆదివారం ఉదయం పలు గ్రామాలలో ఆయన పర్యటించి నారాపల్లి గ్రామంలో శ్రీ కట్ట పోచమ్మ తల్లి ఆలయా పునర్నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. అనంతరం కాచవాని సింగారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ మల్లన్న స్వాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమాంలో పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ ననావాత్ రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్ సర్వే రవీందర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నాయకులు సామల బుచ్చిరెడ్డి, కొంతం యంరెడ్డి, బండారి శ్రీనివాస్ గౌడ్, సుర్వి శ్రీనివాస్ గౌడ్, బద్దం జగన్మోహన్ రెడ్డి, పల్లె బిక్షపతి, పల్లె మాధవి, సుర్వి సుధారాణి, శ్రీనివాస్ రెడ్డి, అయోధ్య, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొగరాలలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు భూమి పూజ



**చంద్రగిరి, మార్చి 9 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం మొగరాల పంచాయతీలో 33/11కేవి విద్యుత్ సబ్ స్టేషన్ కోసం భూమి పూజ కార్యక్రమం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాలతో ఆదివారం స్థానిక ఎన్డీఏ కూటమి నాయకుల సమక్షంలో చేయడం జరిగింది.సుమారుగా మూడు దశాబ్దాల నుంచి రైతులు, గ్రామస్తులు కరెంటు కోతలతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్నికలకు ముందు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గ్రామస్థులకు ఇచ్చిన హామీ మేరకు భూమి పూజ చేయడం జరిగింది. గ్రామం తరపున చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, సర్పంచ్ మధు నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ తలారి బాలశంకర్, టిడిపి నేతలు ధనంజయ నాయుడు, మురళి, చిన్న నాయుడు, ఆనంద నాయుడు, చెన్నకేశవ నాయుడు, గిరి, ఉమేష్, స్థానిక జనసేన, టిడిపి నాయకులు, నాయకురాలు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తోనే స్త్రీలకు స్వేచ్ఛ



**తిరుపతి, మార్చి 9 (నిఘా న్యూస్):** విద్య వల్ల స్త్రీలకు స్వేచ్ఛ,ఆర్థిక భద్రత లభిస్తుందని, అదే సమయంలో మహిళలు తమ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని వెల్లూరు జిల్లా కలెక్టర్ సుబ్బులక్ష్మి విజ్ఞప్తి చేశారు. వెల్లూరులోని నరువి హాస్పిటల్స్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె మాట్లాడుతూ, ప్రపంచాన్ని మంచి ప్రదేశంగా మార్చడంలో మహిళలు ముందున్నప్పటికీవారు కూడా తమ కోసం ఆరోగ్యకరమైన రేపటిని చూసుకోవాలని అన్నారు. మహిళలు ఎన్నో రంగాల్లో ముందుకు వచ్చి రాణిస్తున్న ఈ రోజు మహిళా దినోత్సవం మనందరికీ ప్రత్యేకమైన రోజు అని, నాకు ఇంటిలోని మహిళలే కుటుంబానికి మూలమని, మనం ఎక్కడికి వెళ్లినా, ఏం చేసినా ఆఖరుకు అమ్మ గుర్తుకు వచ్చేది పిల్లల కార్యకలాపాలేనని సుబ్బులక్ష్మి అన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలి

### శ్రీ సీతారాముల ఆలయంలో సీసీ కెమెరాల ప్రారంబించిన ఎస్సై

మోత్కూర్, మార్చి 9 (నిఘా న్యూస్): ఆలయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు తో దొంగతనాలను నియంత్రించవచ్చని,నేరాల నియంత్రణ కి ప్రతి ఒక్కరు సీసీ కెమెరాల ఏర్పాటు కి స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎస్ఐ దొమ్మేటి నాగరాజు అన్నారు.మున్సిపల్ కేంద్రానికి చెందిన ఎన్నారై రాపోలు సుదర్శన్ ఆర్థిక సహకారంతో రూ.31 వేల తో శ్రీ ఆంజనేయ,సీతారాముల ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శనివారం ఎస్ఐ డి.నాగరాజు,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి,దాత తల్లి రాపోలు సుగుణమ్మ ప్రారంభించారు.దాత సుదర్శన్ దాతృత్వం అభినందనీయమని ఎస్ఐ కొనియాడారు.ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు రాపోలు పరందాములు,శోభారాణి, ఆలయ పూజారి సూరిబాబు శర్మ,ఆలయ కమిటీ ప్రతినిధులు దంతురి కృష్ణ,పల్లెర్ల వెంకన్న,కొత్తపల్లి వెంకటేశ్వర్లు,ప్రతినిధులు ధబ్బేటి సోంబాబు,అనంతుల అశోక్,మెంట నగేష్,బుంగపట్ల సుదర్శన్, శివ కుమార్ లు పాల్గొన్నారు.



# జోకర్ పాత్రకు జీవం పోస్తున్న ఎమ్మెల్యే

- దోసెడు ఇసుక తీయనియ్యను అన్నావు
- వంగమర్తి నుండి వందలాది లారీల్లో ఇసుక ఎలా తరులుతుంది
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి



**మోత్కూరు, మార్చి 9 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా బ్రోకర్ చేతలు చేస్తుంటే తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తుంగతుర్తి నియోజకవర్గంలో జోకర్ పనులు చేస్తున్నాడని బిఆర్ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ఘాటైన విమర్శలు చేశారు. ఆదివారం ఆయన తన స్వగ్రామమైన మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలోని ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ హయాంలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నుండి వచ్చిన నీళ్లకు ఎమ్మెల్యే సామేల్ పూలు జల్లి పూజలు చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో దోసెడు ఇసుక తీయనియ్యను అని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి నేడు వంగమర్తి నుండి వందలాది లారీల్లో ఇసుక తరలిపోతున్న కిమ్మనకుండా ఎలా ఉండిపోతున్నావని ఎమ్మెల్యేను రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. మోత్కూరులో 40ఫీట్ల వెడల్పుతో రోడ్డు ఎక్కడ ఉందో చూపిస్తారా అని సవాల్ విసిరారు. తమకు నచ్చిన నాయకుల వద్ద 30 ఫీట్లు, సామాన్య ప్రజానీకం ఇంటిముందు 40 ఫీట్లు రోడ్డు వెడల్పు చేయించారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ హయాంలో ప్రారంభించిన మున్సిపల్ కార్యాలయం పూర్తి చేయించే సోయి ఎమ్మెల్యేకు లేదని విమర్శించారు. అదే విధంగా గాదరి కిషోర్ కుమార్ హయాంలో మోత్కూరు మండల విలేకరులకు ఇండ్ల స్థలాలు ఇస్తే వాటిని అప్పగించడానికి సామేలు సొమ్మేమి పోయిందని ప్రశ్నించారు. జీత, భత్యాలు లేకుండా విధులు నిర్వహించే విలేకరులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే మీతో పాటు మేమందరం కూడా సంతోషిస్తాం అని అన్నారు. తక్షణమే విలేకరుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కెసిఆర్ కల్పించిన రిజర్వేషన్ల వల్లనే ప్రస్తుత మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నూనె ముంతల విమల చైర్మన్ అయ్యారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఎమ్మెల్యే సామేల్ నోటికి ఎంత మాట వస్తే అంత మాట అంటున్నాడని, రాజకీయ బిక్ష పెట్టిన కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, జగదీశ్ రెడ్డి లను తిడితే సహించేది లేదని హెచ్చరించారు. దండాలు, దస్కాలు పెడితే గిడ్డంగుల చైర్మన్ పదవి వచ్చిందన్న విషయాన్ని మరిచి పోవద్దని చురక అంటించారు. గిడ్డంగుల చైర్మన్ పదవి ఇవ్వకపోతే అసలు నీ స్థానం ఎక్కడో నువ్వే ఊహించుకోవాలని ఎమ్మెల్యేను ఉద్దేశించి పేర్కొన్నారు. ఎమ్మెల్యే అయ్యాక అధికారుల మీద జులుం చేస్తున్నారని అన్నారు. తాను నిజాలు మాట్లాడుతుంటే దళిత ఎమ్మెల్యేపై అగ్రవర్ణాలు అక్కసు వెళ్లగక్కుతున్నాయని అంటున్నారని తనను తానే విమర్శించు కున్నారు. ప్రజలందరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు అందించాలని డిమాండ్ చేశారు. తమ పార్టీకి చెందిన మోత్కూరు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తీపి రెడ్డి సావిత్రమ్మను సీటు నుండి దించివేసి ఏమి సాధించావో చెప్పాలని అన్నారు. సంవత్సర కాలంలో మున్సిపాలిటీలో అభివృద్ధి ఎంత చేశారు ప్రజలకు వివరించాలన్నారు. మానాయకుంట-జానకిపురం రోడ్డును తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ల నుండి 20శాతం కమిషన్లు డిమాండ్లు చేస్తున్నారని ఆరోపించారు. కమిషన్లకు కక్కుర్తి పడకుండా పాలకులు అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మోత్కూరు, అడ్డగూడూరు మండలాల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మోత్కూరు పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను, ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేశం, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబర్ దాసరి తిరుమలేష్, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్లు కొనతం యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్, నాయకులు డాక్టర్ కోక బిక్షం, రాంపాక నాగయ్య, సామ పద్మా రెడ్డి, కొండా సోంమల్లు, అన్నందాస్ విధ్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మజీద్ ఏ నూర్ ప్రాంగణంలో షెడ్డు నిర్మాణం

### లక్షా 50 వెలను విరాళంగా అందజేసిన ఎగుమాటి రాంరెడ్డి



**మోత్కూరు, మార్చి 9 (నిఘా న్యూస్):** మోత్కూరు మున్సిపాలిటీలోని మజీద్ ఏ నూర్ ప్రాంగణంలో షెడ్డు నిర్మాణం కోసం ప్రముఖ వ్యాపారవేత్త ఎగుమాటి రాంరెడ్డి లక్షా 50 వేలను ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి తో కలిసి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ సభ్యులు,స్థానిక పెద్దలు రాంరెడ్డి కి, సోమిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజానికి మత సామరస్యాన్ని, ఐక్యతను ప్రోత్సహించే ఈ దాతృత్వం మనందరికీ ఆదర్శం అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎగుమాటి రాంరెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలకు సహాయపడటం మన బాధ్యత మతాన్ని మించిపోయే మనస్తత్వం అనేదే అసలైన ధర్మం.ఈ చిన్న సహాయంతో మజీద్‌కు వచ్చే భక్తులకు ఉపయోగపడతానంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం పైళ్ల సోమిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో అర్థవంతమైన మార్పు రావాలంటే మనం ముందడుగు వేయాలని, రాంరెడ్డి చేసిన సహాయం చాలా గొప్ప విషయమని ఇది ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి. సమిరుద్దీన్, ఎండి ఖలీల్, ఎండి షాకిరుద్దీన్, మునిరుద్దీన్, జహంగీర్ పాషా, జానీ, అమీర్, అబ్బాస్, అలీముద్దీన్, ఖయ్యూం, షరీఫ్, ఖదీర్, ఇమ్రాన్, సలీం పాల్గొన్నారు.

## స్టేషన్ ఘనపూర్ లో...
## ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు 200కోట్లు

### రాష్ట్ర వ్యాప్తంగా 55 పాఠశాలలకు 11వేల కోట్ల నిధులు



**వరంగల్, మార్చి 9 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద పీట వేస్తూ నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ల ఏర్పాటుకు ఒక్కో పాఠశాలకు 200 కోట్ల చొప్పున మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 55 పాఠశాలలకు 11 వేల కోట్ల నిధులను కేటాయిస్తూ జీవో జారీ చేయడం హర్షించదగిన విషయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కాబోతుందని వెల్లడించారు.

## బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు విడుదల



**మధిర, మార్చి 9(నిఘా న్యూస్):** వంగవీడు, కిష్టాపురం గ్రామాలకు బీటీరోడ్ల నిర్మాణానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో నిధులు మంజూరయ్యా అని రూ. 4.40 కోట్లు వంగవీటి గ్రామానికి మంజూరు కాగా కృష్ణాపురం గ్రామానికి 2.20 కోట్ల రూపాయలు మంజూరు అయినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ తెలిపారు.మల్లు భట్టి విక్రమార్క రోడ్ల అభివృద్ధి, ఆధునీకరణకు నిధులు మంజూరు చేసినట్లు అయన తెలిపారు.ఈ మేరకు త్వరలో జరగనున్న రోడ్డు నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంను ఆదివారం కాంగ్రెస్ బృందం పరిశీలించింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, వేల్పుల చెంచయ్య,ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దారా బాలరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, వంగవీడు గ్రామ శాఖ అధ్యక్షులు ఓబుల కృష్ణారెడ్డి, ఓబుల లక్ష్మారెడ్డి, సంపసాల రామకృష్ణ,కృష్ణాపురం గ్రామ శాఖ అధ్యక్షులు, పోచేపల్లి శంకర్ రావు, చెరుకూరి సురేష్, నాగిరెడ్డి, నాయక్ పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

**బోడుప్పల్, మార్చి 9 (నిఘా న్యూస్):** మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ కాలనీలో మేడిపల్లి మండల కార్యదర్శి సి. హెచ్ మాధవి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మహేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి, అధ్యక్షులు జే లక్ష్మి మరియు హైమావతి పాల్గొనడం జరిగినది. మహిళా సమాఖ్య జెండాను జె లక్ష్మి ఆవిష్కరించడం జరిగింది. ఇరువురు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు కుటుంబ బాధ్యతలో ఎంతో శ్రమిస్తారని, వారి శ్రమకు తగిన గుర్తింపు లభించడం లేదన్నారు. కానీ తల్లిగా పిల్లల సంరక్షణ బాధ్యత నుంచి అంతరిక్షంలో పరిశోధనల దాకా నేడు మహిళలు ఎదిగారని గుర్తు చేశారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో మహిళలు మరింతగా రాణించాలని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే మహిళలు చాలా చైతన్య వంతులయ్యారని, కుటుంబానికే కాకుండా సమాజంలో కొచ్చి రాజకీయ పదవుల్లో కూడా రాణిస్తున్నారని, మహిళలు పురుషులు ఒకరికొకరు సమన్వయం చేసుకుంటూ తమ ఇంటికి సమాజానికి దేశానికి ఆదర్శవంతంగా ఉండాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే ప్రమీల, మండల అధ్యక్షురాలు జ్యోతి, సైదమ్మ, మండల నాయకులు ఆండాలు, నరసమ్మ, రాజమ్మ, మల్లమ్మ జయమ్మ, ఆండాలు రేనా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**చంద్రగిరి, మార్చి 9(నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలంలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాకాల, తిరుపతి మండలాలకు సంబందించిన పలువురికి సి.ఎం.ఆర్.ఎఫ్ సహాయ నిధి ద్వారా సుమారు 25లక్షల 50వేల 117 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. అనారోగ్య, ప్రమాదం, ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనారోగ్య,ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సిఎంఆర్ఎఫ్ చెక్కులను పాకాల మండలం చిన్నగోర్పాడు పంచాయతీకి చెందిన జ్యోతమ్మ భర్త ప్రకాష్ బాబు నాయుడుకు లక్ష,76 వేల రూపాయలు,కొత్త వడ్డిపల్లికి చెందిన నరసింహులు సతీమణి సుశీలమ్మకు 53 వేల,300 రూపాయలు బాధిత కుటుంబ సభ్యులకు టిడిపి పాకాల మండల అధ్యక్షుడు బోయపాటి నాగరాజు నాయుడు,మాజీ ఎంపీటీసీ నాని సమక్షంలో ఎమ్మెల్యే పులివర్తి నాని అందజేశారు. కష్టకాలంలో మా కుటుంబాన్ని ఆదుకొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్,ఎమ్మెల్యే పులివర్తి నానికి ప్రత్యేక ధన్యవాదాలు భాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఠాపురంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభ



జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి పిలుపు

**శ్రీకాళహస్తి, మార్చు 9 (నిఘా న్యూస్):** ఈ నెల 14న పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభలో శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కొట్టే సాయి పిలునిచ్చారు. ఈ రోజు స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ సభ ఏర్పాట్లపై నియోజకవర్గ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించి ఆవిర్భావ సభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొట్టే సాయి మాట్లాడుతూ జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక జరుగుతున్న తొలి సభ కావటంతో జనసైనికులు, వీర మహిళలు రెట్టించిన ఉత్సాహంతో సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పిఠాపురం ఆవిర్భావ సభను జయప్రదం చేసేందుకు నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నియోజకవర్గం నుంచి తరలిరావాలని కోరారు.

ఈ సమావేశంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, నాయకులు కుమార్, మహేష్, గరికపాటి చంద్ర ప్రతాప్ పగడాల సుధాకర్, నక్క ప్రసాద్, అరిగల వేణు, ఈర్ల చిరంజీవి, ఢిల్లీ బాబు, పసుపులేటి నవీన్, లీలాధర్, బాలాజీ, లోకేష్, కాపునాడు నాయకులు పాల్గొన్నారు.

## కరీంనగర్ సీపీగా
# గౌస్ ఆలం బాధ్యతల స్వీకరణ



**కరీంనగర్, మార్చి 9 (నిఘా న్యూస్):** కరీంనగర్ నూతన పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం ఆదివారం భాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేసిన బదిలీలలో భాగంగా ఆదిలాబాద్ ఎస్పీగా పనిచేస్తున్న ఆయన నూతన కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా నియమించబడ్డారు. బాధ్యతల స్వీకరణకు కరీంనగర్ కు విచ్చేసిన గౌస్ ఆలం కరీంనగర్ పోలీస్ కమీషనర్‌గా ఉన్న అభిషేక్ మొహంతి ను పూల మొక్కను అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. కమిషనరేట్ లోని నేరాలు, శాంతి భద్రతల గురించి తెలుసుకున్నారు. నూతన పోలీసు కమీషనర్ కు సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి. అనంతరం కమిషనరేట్ లోని పోలీస్ అధికారులు నూతన పోలీసు కమీషనర్‌కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కరీంనగర్ నూతన పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ముఖ్యంగా నేరాల నియంత్రణపై ప్రధాన దృష్టి సారిస్తామన్నారు. శాంతిభద్రతలు కాపాడటం, రోడ్డు భద్రత, ఉల్లంఘనల నివారణ, పట్టణ పోలీసింగ్‌పై దృష్టి సారించడం, పౌర-ఆధారిత పోలీసింగ్ సేవలు, ప్రజా భద్రతా సమస్యలు పరిష్కరించుట కృషి చేస్తామన్నారు. పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగిస్తామన్నారు. కమిషనరేటులోని పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మి నారాయణ, రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్, ప్రొబేషనరీ ఐపీఎస్ వసుంధర యాదవ్ కమిషనరేట్ లోని ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐ లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం



**మోత్కూరు, మార్చి 8(నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ మోత్కూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా రేషన్ డీలర్లను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు చాడ మంజుల సీనియర్ నాయకులు కొనతం నాగార్జున రెడ్డి,కూరాకుల వెంకన్న మాట్లాడుతూ భారతదేశంలో మహిళా సాధికారత కోసం మహిళలను ఆర్థిక,సామాజిక, మానసికంగా ఉండే విధంగా సమాజంలో వారి కీలక పాత్రను గుర్తించడానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ మహిళ ఎదుగుదలకు ప్రారంభించిన పథకాలు బేటి బచావో బేటి పడావో, ఉజ్వల యోజన,సుకన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి మాతృ వందన యోజన,ముద్ర యోజన,స్టాండప్ ఇండియా మిషన్ ద్వారా సమాజంలో గౌరవంగా తల ఎత్తుకొని జీవించే విధంగా ఉన్నాయన్నారు. అలాగే చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య,మహిళా మోర్చా నాయకులు ఏషాబోయిన రమణ,వనం రేణుక,జిలకర దశరథ, కందుకూరు ప్రకాష్,పుల్కం శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అడ్వెంచర్ క్యాంప్

### ముఖ్య అతిథిగా స్టేట్ చీఫ్ కమిషనర్ రామ గంగాధర్






**తిరుపతి, మార్చి 9 (నిఘా న్యూస్):** హిందూస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అడ్వెంచర్ క్యాంప్ కార్యక్రమాన్ని చిత్తూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో విజయవంతంగా పూర్తి చేసామని కార్యనిర్వాహకులు ఆ ప్రకటనలో తెలిపారు, ఉమ్మడి చిత్తూరు జిల్లా లో హిందూస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అడ్వెంచర్ క్యాంప్ చిత్తూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో విజయవంతంగా పూర్తి అయ్యింది. ఇందులో చిత్తూరు టౌన్ లోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, దేవి బాల మందిర్ స్కూల్, సంసిద్ధి కాంఫర్డ్ వెస్ట్, నార్త్ స్కూల్ పిల్లలు పాల్గొని విజయవంతం చేశారు చీఫ్ గెస్ట్ అయినటువంటి హిందూస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ చీఫ్ కమిషనర్ రామ గంగాధర్ మాట్లాడుతూ స్కౌటింగ్ వలన పిల్లల శారీరక మానసిక దృఢత్వానికి మరియు ఉన్నత చదువులకు ఉద్యోగ అవకాశాలకు ఎంతగానో తోడ్పదుతుందని తెలిపుతూ పిల్లలని ప్రోత్సహించారు. ఇందులో లీలా కుమార్, రాజేష్,శివరామ కృష్ణ, అజయ్ కుమార్, అరవింద్, శివారెడ్డి రమేష్, బాలాజి క్యాంప్ ని ఆర్గనైజ్ చేసి విజయవంతం చేశారు.

# చికెన్ తిని... ఆరోగ్యాన్ని పాడు చేసుకోకండి

**● మెదక్ జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధితో కోళ్ల మృతి ● ఒకే రోజు 3500 కోళ్లు మృతి ● ప్రజలు అప్రమత్తంగా వుండాలని విజ్ఞప్తి చేసిన నిపుణులు**





**సంగారెడ్డి, మార్చి 9(నిఘా న్యూస్):** రాష్టంలో చికెన్ ప్రీతిగా తినే వాళ్ళు అధికం. ఇటీవల చికెన్ తినే ప్రియులు ఆందోళన చెందుతున్నారనేది సత్యం. కోళ్లకు వింత రోగలు రావడం వేలల్లో కోళ్ళు బార్డ్ ఫ్లూ వ్యాధి సోకడం అనేక కోళ్ళు చని పోతున్నాయి. ప్రభుత్వ%శీ% సరైన జాగ్రత్తలు చేపట్టడంలో విఫలం చె%శీ% దరని వాదనలు వినిపిస్తున్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ మండల పరిధిలోని కోళ్ల ఫామ్ హౌస్ 3500 కోళ్లు ఒకే రోజు బార్డ్ ఫ్లూవ్యాధి తో చనిపోయాయి. ఈ వ్యాధి సోకిన కోళ్ళు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చికెన్ షాపులకు సరఫరా చేసినట్టు తెలిసింది. ఈ బర్డ్ ఫ్లూ వ్యాధి సోకిన కోళ్లను విక్రయం చేయొద్దని హెచ్చరించారు. చికన్ ప్రియులు తినొద్దని పేర్కొన్నారు.ఓ వైపు చనిపోయిన కోళ్లను ఎక్కడ పడితే అక్కడ పడ వేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పంట పొలల్లో పడి వేయటం వల్లే కోళ్ల వ్యర్థాలతో దుర్వాసన ప్రభలి అనేక రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నవని నిపుణులు తెలిపారు.కోళ్ల ఫామ్ హౌస్ నిర్వాహకులు ఎక్కడ పడితే అక్కడే చనిపోయిన కోళ్లను పడ వేయవద్దని గోతులు తీసి పూడ్చి వేయాలన్నారు.ప్రభుత్వం తక్షణమే చెర్యలు బార్డ్ ఫ్లూ వ్యాధి ప్రభల కుండా తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

## పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ ప్రారంభించిన సీతక్క

### హాజరైన జిల్లా ఎస్పీ శబరీష్

**ములుగు, మార్చి 9 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రంలో పోలీస్ అధికారులతో సమావేశాలు నిర్వహించేందుకుగాను కాన్ఫరెన్స్ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి సీతక్క అన్నారు. జిల్లాలో నేషనల్ హైవే ఉన్నందున రోడ్డు ప్రమాదాలు తగ్గేందుకు కృషి చేయాలని, యువత మత్తు,మాదకద్రవ్యాల బారిన పడకుండా గంజాయి సరఫరా జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, మహిళలపై జరిగే నేరాలలో నేరస్థులతో కఠినంగా వ్యవహరించాలని అన్నారు, జిల్లాలో రోడ్డు భద్రత, మత్తు మాదక ద్రవ్యాలపై ప్రజలలో అవగాహన కలిగించేలా జిల్లా పోలీస్ యంత్రాంగం చేస్తున్న కృషిని అభినందించారు. అలాగే ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో మహిళలపై జరిగే నేరాలను నివారించడంలో ములుగు జిల్లా పోలీస్ ముందుందని అన్నారు. అలాగే రోడ్డు భద్రతపై ప్రజలలో అవగాహన కలిగించే విధంగా వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు. మత్తు మాదక ద్రవ్యాల పై ప్రజలలో అవగాహన కలిగించే విధంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలియజేశారు. జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసు నినాదాన్ని అనుసరిస్తూనే నేరస్తులతో మాత్రం కఠినంగా వ్యవహరిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, అడిషనల్ ఎస్పీ సదానందం, ములుగు డి.ఎస్. పి.రవీందర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ములుగు జిల్లా సిఐ లు, ఆర్ ఐ లు, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా గాయత్రి దేవి విగ్రహ ప్రతిష్ఠ



**బోడుప్పల్, మార్చి 9 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాయత్రి నగర్ కాలనీలో శ్రీ గాయత్రి దేవి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## మర్ల మణిని సన్మానించిన జిల్లా కలెక్టర్

### పాడేరులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**పాలేరు, మార్చి 9 (నిఘా న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా దినేష్ కుమార్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అమూల్యమైనదని వారి శక్తి, త్యాగం, ప్రేమ, పట్టుదల మాకు స్ఫూర్తి అని కొనియాడారు. జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం రాష్ట్ర నాయకురాలు సామాజిక కార్యకర్త మర్ల మణిని తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయ రాణి, ఉపాధ్యాయులు, మహిళా సంఘాలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం



**హైదరాబాద్ మార్చి 9(నిఘా న్యూస్):** తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు రేపటితో నామినేషన్ ప్రక్రియ ముగుస్తుండగా పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటిస్తున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో సంఖ్యాబలం ప్రకారం కాంగ్రెస్ పార్టీకి నాలుగు స్థానాలు దక్కగా అందులో తన మిత్రపక్షం అయిన సీపీఐకి ఒక స్థానాన్ని కేటాయిస్తున్నట్టు ఆదివారం తెలిపింది. కాంగ్రెస్ అధిష్టానం చేసిన ఈ ప్రకటన అనంతరం సీపీఐ కార్యవర్గం సమావేశం అయ్యి తమ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రకటించారు. కాగా ఇప్పటికే కాంగ్రెస్,బీఆర్ఎస్ వర్గాలు తమ అభ్యర్థులను ప్రకటించగా.. తాజాగా సీపీఐ కూడా తమ అభ్యర్థిని వెల్లడించింది. కాంగ్రెస్ అభ్యర్థులుగా విజయశాంతి, అద్దంకి దయాకర్, కేతావత్ శంకర్ నాయక్ లను బరిలో నిలబెడుతుండగా.. బీఆర్ఎస్ దాసోజు శ్రవణ్ కుమార్ ను నిలబెదుతోంది. కాగా ఈ ఎన్నికలకు రేపటితో నామినేషన్ గడువు ముగుస్తుండగా.. ఈనెల 20న ఎన్నిక జరగనుంది. అదేరోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు జరిపి విజేతలను ప్రకటిస్తారు.

## ప్రభుత్వ హాస్టల్స్.. గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించాలి

**● వేలాది మంది విద్యార్థులతో ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా ● రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య**





**హైదరాబాద్, మార్చ్ 9(నిఘా న్యూస్):** ప్రభుత్వం గుచ్చి బౌలి ఇతర స్థలలో భూములు వేలం వేసి అమ్మలని చూస్తుంది దీనిని గట్టిగా వ్యతిరేస్మిస్తున్నాం. ఇట్టి స్థలాలు ప్రభుత్వ హాస్టల్స్ గురుకులాలకు వినియోగించాలని జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. జాతీయ బీసీ సంఘం అద్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరైన ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ హాస్టళ్ల నిర్వహణలో ప్రభుత్వం నిర్లక్ష్యం మానుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలు ప్రజల ఆస్తులు వీటిని ప్రజా అవసరాలకు పేదల ఇండ్లు నిర్మించానికి, ప్రభుత్వ ఆఫీసులకు హాస్టల్స్ కు పాఠశాలల నిర్మాణానికి ఉపయోగించాలి అంతే గాని అమ్మకానికి కాదు ఇప్పుడు అమ్మితే భావితరాలకు ఏమి ఉంటుందని ప్రశ్నించారు. గతంలో కూడా ప్రభుత్వాలు అమ్మడానికి ప్రయత్నం చేశారు అప్పుడు మేము గట్టిగా వ్యతిరేకిరించడం తో అమ్మేవాటిని ఆపివేశారని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా ప్రభుత్వ స్థలాలను వేలం వేయరాదని కోరారు. ఇది బీసీ కాలేజీ హాస్టల్స్ బీసీ గురుకుల పాఠశాలల కు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీసీ హాస్టల్లలో, గురుకులాలలో మౌలిక వసతులకై పోరాడుతున్న విద్యార్థులను సన్మానించారు.

## ప్రతి కార్మికుడు లేబర్ ఇన్సూరెన్స్ కార్డు కలిగి ఉండాలి

### సిపిఐ నాయకులు ముత్యాల యాదిరెడ్డి

**అబ్దుల్లాపూర్‌మెట్, మార్చ్ 9 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండలం పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి 12వ వార్డు రావి నారాయణరెడ్డి కాలనీ -2 సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్, అజ్మీరా హరి సింగ్ నాయక్, బికెసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్ ఆధ్వర్యంలో లేబర్ కార్డులు, ఇన్స్యూరెన్స్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్మికుల పిల్లలకు ఉచిత వైద్య, విద్య అందించాలని డబుల్ బెడ్ రూమ్ ఇల్లను ఇవ్వాలని, ప్రతి ఒక్క కార్మికుడు లేబర్ ఇన్సూరెన్స్ కార్డు పొందాలని, 50 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికునికి నెలకు రూ .5 వేల పెన్షన్ ఇవ్వాలని అన్నారు. కార్మికుడు ప్రమాదంలో మరణిస్తే కార్మికుని 10 లక్షల రూపాయలు ఇవ్వాలని కార్మిక చట్టాలను



ఎంతో కష్టపడి సాధించుకున్న 44 చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు కోడ్లుగా మార్చిన కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని రాబోయే ఎలక్షన్లలో ఎర్రజెండా రెపరెపలాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, అర్ ఎన్ ఆర్ కాలనీ-2 ఇన్చార్జి చిర్రా శేఖర్, ధూపం నిరంజన్, వెంకటేష్, మంగళపల్లి రవి, కాసిం, నీలాబాయి, రవళి, ఎస్ కె షైన్, నినావత్ జ్యోతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మిలటరీ పట్టాకు నకిలీ పాసు పుస్తకాలు

**పలమనేరు, మార్చి 9 (నిఘా న్యూస్):** చిత్తూరు జిల్లా,పలమనేరు మండలం,కొలమాసన పల్లి రెవిన్యూ దాఖలా సర్వే నెంబర్ 852/1 నందు 3.15ఎకరాలు, 853/1 నందు 1.14ఎకరాలు, 854/1 నందు 41సెంట్లు పట్టానెంబర్ 989గా చిత్తూరు జిల్లా,చౌడేపల్లి మండలం, చారాల గ్రామానికి చెందిన మిలటరీ పట్టాగా టి నాగయ్య కు చిత్తూరు జిల్లా,కలెక్టర్ ఎండార్స్ మెంట్ నెంబర్ 1466/1094/68 తేది19-10-1968 గా ఇచ్చి యున్నారు. సదరు భూమికి సంబందించి ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా పలమనేరు తాహాశిల్దార్ వారు కొంత భూమిని రద్దు పరచి ఇతరులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చినట్లు తెలుస్తుంది. ఐతే తాహాశిల్దార్ వారు ఎటువంటి ఉత్తర్వులు లేకుండా ఎలా పట్టారద్దు పరచారని, టి.నాగయ్య కుమారుడు గోవిందయ్య,1 జనవరి 2024 న ధరఖాస్తు చేశారు.అప్పటికి సమాచారం ఇవ్వలేదు. ఈ మధ్య



జరిగిన రెవెన్యూ సదస్సులలో పిర్యాదు చేయగా మా భూమి ని సర్వే చేయడానికి వెళ్తే దొడ్డిపల్లి గ్రామస్థులు సర్వే చేయకుండా అడ్డుకున్నారు.రెవిన్యూ సదస్సులో వచ్చిన ఫిర్యాదుపై విచారణ నిమిత్తం గ్రామ రెవెన్యూ అధికారిణి, సర్వేయర్, తలారి గ్రామానికి వెళ్లి సర్వే చేయాలంటే గ్రామస్థులు అడ్డు కున్నారు.ఈ విషయం పై తహసీల్దార్, జిల్లా కలెక్టర్ చొరవ చూపి మిలిటరీ పట్టా రద్దు చేసిన వారిపై, చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలి.

## భారత్ విజయంతో మాజీ ఎంపీ నామ హర్షం



**ఖమ్మం, మార్చి 9(నిఘా న్యూస్):** దుబాయ్‌లో ఆదివారం జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో న్యూజిలాండ్‌పై 4 వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం సాధించడం పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత,ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నామ భారత్ క్రికెట్ టీంకు అభినందనలు తెలిపారు.ఈ విజయంతో భారత్ మరోసారి ప్రపంచ క్రికెట్‌లో తన ఆధిపత్యాన్ని నిరూపించుకుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు ప్రతి మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో విజయాన్ని సాధించడం విశేషమన్నారు. కఠిన సాధన, మళ్లీ మళ్లీ విజయాలను సాధించే ఆత్మవిశ్వాసం జట్టులో స్పష్టంగా కనిపించడంతో పాటు కెప్టెన్ రోహిత్ శర్మ నాయకత్వం, ఆటగాళ్ల సమిష్టి కృషి, సమర్థమైన ప్రణాళికలతో భారత క్రికెట్ జట్టు అగ్రస్థాయిలో నిలిచిందన్నారు. ఈ గెలుపు భారత క్రికెట్‌కు గర్వకారణం," అని నామ అభిప్రాయపడ్డారు.ఆటగాళ్ల స్ఫూర్తిదాయకమైన ఆటతీరుతో ఈ విజయ యాత్ర కొనసాగాలని, భవిష్యత్‌లో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నా అని తెలిపారు.

## మావోయిస్టుల డంప్ లభ్యం



**భద్రాచలం, మార్చి 9(నిఘా న్యూస్):** అత్యాధునిక పరికరాలతో కూడిన మావోయిస్టుల డంప్ భద్రతా బలగాల చేతికి చిక్కింది. ఛత్తీస్గఢ్ సుక్మా జిల్లా, చింతల్నార్ పోలీస్టేషన్ పరిధిలోని గోమ్ గూడా క్యాంపు పరిధిలో భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం అడవులను గాలిస్తుండగా మావోయిస్టులకు సంబంధించిన అత్యాధునిక ప్రింటర్లు కల డంప్ లభ్యం అయింది. ఈ డంప్ లో లేజర్ ప్రింటర్ తో పాటు ఇన్వెర్టర్, ఎలక్ట్రానిక్ పరికరాలు లభించాయి. మావోయిస్టులు తమ ప్రచారానికి ఈ పరికరాలు ఉపయోగిస్తారు.

## ఓ మృతదేహాన్ని వెలికితీసిన రెస్క్యూ బృందం



**హైదరాబాద్, మార్చి 9 (నిఘా న్యూస్):** ఎస్ఎల్‌బిసి రెస్క్యూ ఆపరేషన్లో కీలక పురోగతి జరిగింది. రెస్క్యూ టీమ్ కాసేపట్లో ఓ మృత దేహాన్ని బయటకు తీసుకురానుంది. ధ్వంసమైన టిబిఎం మిషన్లో ఇరుక్కుపోయిన మృతదేహాన్ని గుర్తించి వెలికితీశారు. నుజ్జునుజ్జయని స్థితిలో మృతదేహం ఉంది. చేతికి కడియం ఉన్నట్లు గుర్తించారు. ఆ వ్యక్తి గురుప్రీత్సింగ్ అయి ఉంటాడని అనుమానం వ్యక్తంచేస్తున్నారు. ఆ మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పజెప్పే అవకాశం ఉంది.

## బైరెడ్డి చొరవతో మందిర స్థల వివాదం పరిష్కారం



**నంద్యాల, మార్చి 9 (నిఘా న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా మారుతి నగర్‌లో ప్రార్థన మందిర స్థలం 39.66 సెంట్లు వివాదంలో ఎస్సీ మాదిగ కుటుంబాలు, బైబిల్ మిషన్ చెందిన వారితో మందిర స్థలం తమదే అంటూ ఒకరినొకరు గత కొన్ని ఏళ్లుగా గొడవలు పడుతూ పోలీస్ స్టేషన్ కు వెళ్లిన ఘటనలు అనేకంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇరు వర్గాలు ఆదివారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బైరెడ్డి ఇరువర్గాలను తన గృహము వద్దకు పిలిపించుకొని ఇరువర్గాల అభిప్రాయాలను తెలుసుకొని ప్రార్థన స్థల మందిరం 39.66 సెంట్లలో హెూలీ తెలుగు బాప్టిస్ట్ చర్చి కి10.సెంట్లు, బైబిల్ మిషన్ మందిరానికి 10సెంట్లు, మిగతా ఖాళీ స్థలం కమ్యూనిటీ హాల్‌కి సంబంధించిందిగా నిర్ణయించి సమస్యకు ఇరువు వర్గాలకు ఆమోద యోగ్యమైన స్థల వివాదాన్ని పరిష్కరించారు. దీంతో ఇరువర్గాలు గత కొన్ని సంవత్సరాలుగా నాయకుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగి అలసిపోయామని, మా సమస్యను ఎంతో మంది రాజకీయ నాయకులకు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎవరు పరిష్కరించలేదని, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఇరువర్గాల సమస్య పరిష్కారం అయిందని సంతోషం వ్యక్తం చేస్తూ ఇరువర్గాల పెద్దమనుషులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు.

# ఆధారాలు లేకుండా నిందలేస్తే సహించేది లేదు

**● ఎమ్మెల్యే బొజ్జలపై నిందలేస్త ఊరుకోం ● స్థిరత్వం లేని రాజకీయ నేత ఎస్సీవీ ● టిడిపి నేత మాజీ కౌన్సిలర్ దుర్గాప్రసాద్**

**శ్రీకాళహస్తి, మార్చ్ 9 (నిఘా న్యూస్):** స్థిరత్వం లేని రాజకీయాలకు క్యారాఫ్ అడ్రస్ గా ఎన్నికల సమయం నాటికి ఏ పార్టీలో ఉంటాడో తెలియని రాజకీయ నేతగా మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు నిలిచారని టిడిపి నేత మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిపై లేనిపోని నిందలేస్తే సహించేది లేదని ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో హెచ్చరించారు. ఓటేరు భూముల వివాద సమస్య ఎప్పటి నుంచో ఉందని ఇవాళ కొత్తగా వచ్చింది కాదన్నారు. ఉన్నఫలంగా రైతులు గుర్తొచ్చి ఇప్పుడు అండగా ఉన్నాంటూ చెబుతున్న ఎస్సీవీ గత ఐదేళ్లు వైసీపీలో ఉన్నసమయంలో ఎందుకు ఈ అంశం ప్రస్తావించలేదని నిలదీశారు. అదేవిధంగా శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గడచిన ఐదేళ్ల పాలనలో సాగించిన భూ కబ్జాలు, అవినీతి, అరాచక, అక్రమాలపై ఏనాడైనా ఎస్‌సివి పాత్రికేయ సమావేశం పెట్టి ఎండగట్టారా అని ప్రశ్నించారు. తన దృష్టికి వచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఓటేరు చెరువును ఆక్రమణల నుంచి సంరక్షించాలని మాట్లాడేసరికి ఆత్మరక్షణలో పడి విచక్షణ కోల్పోయి ఏమి మాట్లాడుతున్నారో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఓటేరు భూములపై మాట్లాడే తప్ప ఎక్కడ కూడా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఎస్ సివి నాయుడు పేరు ప్రస్తావించలేదని అయినప్పటికీ ఆయనను ఆక్రోసం ,ఆందోళన ఎందుకో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా నాటి నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీతో సుదీర్ఘ ప్రయాణం సాగిస్తూ 40ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగిన బొజ్జల ఫ్యామిలీ గురించి మాట్లాడే ముందు తన అవినీతి పుస్తకంలోని పేజీలను చదువుకోవాలని హితవు పలికారు. మాజీ మంత్రి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కీర్తిశేషులు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ఆశయ సాధనే లక్ష్యంగా తండ్రికి తగ్గ తనయుడుగా ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి నేటి వరకు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అసెంబ్లీలో నియోజకవర్గంలో గత వైకాపా ఐదేళ్ల పాలనలో నెలకొన్న సంక్షేమ వసతి గృహాల్లోని దుస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రెండు నెలల వ్యవధిలోనే శ్రీకాళహస్తి పట్టణం, రేణిగుంట పట్టణంలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను మౌలిక వసతులతో పాటు కార్పొరేట్ స్థాయిలో అన్ని హంగులతో తీర్చిదిద్ది ఇటీవలే ప్రారంభించి సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల పాలిట మామయ్యగా నిలిచారని, అదేవిధంగా ఇటీవల ముక్కంటి బ్రహ్మోత్సవాలను నభూతో న భవిష్యత్, కని విని ఎరుగని రీతిలో నిర్వహించి సామాన్య భక్తులకే పెద్ద పీట వేసి నియోజకవర్గ ప్రజల నుండే కాకుండా ఏపీ



సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నుండి అభినందనలు అందుకోవడమే కాకుండా వైకాపా నేతల సైతం ప్రశంసించారని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్న ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో శ్రీకాళహస్తి పట్టణంలోని 20 ఏళ్ల పైగా నివాసముంటున్న కొండమిట్ట, ఎన్టీఆర్ నగర్, దుర్గమ్మ కొండ, ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రం అందజేయాలని రెవెన్యూ మంత్రి సైతం కోరి పేదల పక్షాన నిలిచారని గుర్తు చేశారు. ఇలా స్వల్ప కాల వ్యవధిలోని నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, జవాబుదారి తనంతో కూడిన పాలన అందిస్తూ నియోజకవర్గ ప్రజల నుండి ప్రశంసలు అందుకుంటున్న తరుణంలో ఓర్వలేకే మాజీ ఎమ్మెల్యే ఎస్సీ వి లేనిపోని అబాండాలు వేస్తున్నారని రాజకీయాల్లో హుందాతనం ఉండాలని తెలుగుదేశం పార్టీ అంటేనే క్రమశిక్షణకు మారుపేరని క్రమశిక్షణకు, అభివృద్ధికి మారుపేరు బొజ్జల కుటుంబం అని కాబట్టే మాజీ మంత్రి కీర్తిశేషులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డిని ఆరుసార్లు ఎమ్మెల్యేగా, మూడుసార్లు మంత్రిగా చేసిన ఘనత నియోజకవర్గ ప్రజలదేనని అన్నారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే తన వ్యాఖ్యలపై పునరాలోచన చేసుకోవాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని తెలిపారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com